# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 19 మార్చి 2025 | ■ 12 పేజీలు


### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోకు

## స్కోచ్ పురస్కారం

12లో




- ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి గాను అరుదైన గుర్తింపు
- గిరిజన పోషమిత్ర, క్యాంటీన్ ఏర్పాటులో ప్రత్యేక చొరవ
- 29న ఢిల్లీలో అవార్డు అందుకోనున్న కలెక్టర్, ఐటీడీఏ పీఓ

కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తాలకు స్కోచ్ అవార్డు లభించింది. ఈ మేరకు స్కోచ్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ దలాల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 29న ఢిల్లీలోని లోధి రోడ్‌లో గల ఇండియా హ్యాబిటేట్ సెంటర్‌లో కలెక్టర్, పీఓ ఈ అవార్డును అందుకోనున్నారు. ఆరోగ్య పాఠశాల అమలుకు శ్రీకారం చుట్టి విద్యార్థుల్లో గణనీయమై మార్పులు తీసుకువచ్చారు. అదే విధంగా గిరిజన విద్యార్థుల్లో పౌష్టికాహార నివారణకు రాష్ట్రంలో మొదటిసారిగా గిరిజన పోషణ మిత్ర, స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు గిరిజన క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడంలో పీవో ముందు వరుసలో నిలిచారు.




## కరుణించేనా?
# భట్టి బడ్జెట్‌పై ఆశలు
## నిధులిచ్చేనా?

- నేడు బడ్జెట్ ప్రవేశపెట్టనున్న 'భట్టి'
- గతేడాది కేటాయింపులు అంతంతే
- మెరుగుపడని విద్య, వైద్యారోగ్యం, ఉపాధి
- అసంపూర్తిగా సాగునీటి ప్రాజెక్టులు
- వంతెనలు లేక రాకపోకలకు ఇబ్బందులు
- ఈ బడ్జెట్‌పైనే జిల్లావాసుల ఆశలు
- ఇప్పటికే ప్రతిపాదనలు పంపిన ఎమ్మెల్యేలు
- ఉమ్మడి జిల్లాపై వరాల జల్లు కురిపించేనా?

కాంగ్రెస్ సర్కార్ బుధవారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ పద్దు చదవనున్నారు. బడ్జెట్‌లో జిల్లాకు ఒనగూరే చర్యలు ఏవైనా ఉంటాయా.. అని జిల్లా ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. గతేడాది బడ్జెట్‌లో నామమాత్రంగా జిల్లాకు కేటాయింపులు జరిగినా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. నేటి బడ్జెట్‌పై జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రధానంగా ఏళ్లుగా ఎన్నో ప్రాజెక్టు పెండింగ్‌లో ఉన్నాయి. వాటికి నిధులు కేటాయిస్తారా.. అనేది చూడాల్సిందే. కొన్ని ప్రాజెక్టు అసంపూర్తిగా ఉండగా, మరికొన్ని ప్రారంభించాల్సి ఉంది. రహదారులు, బ్రిడ్జీల నిర్మాణంపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.

### రాత్రంతా శిబిరంలోనే..




అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ల ఎదుట తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్-హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో 48 గంటల మహాధర్నా మంగళవారం ముగిసింది. రాత్రంతా శిబిరంలోనే బతుకమ్మ ఆటపాటలతో నృత్యాలు చేశారు. మంగళవారం మధ్యాహ్నం వంటావార్పుతో నిరసన తెలియజేశారు.



### తాగు నీటి ఎద్దడి నియంత్రణకు ప్రణాళిక

### క్షణకాలం..

నాచావుకు భార్య, అత్తమామలే కారణం.. సెల్ఫీ వీడియోదిచె తీసి యువకుడి ఆత్మహత్య

### అసెంబ్లీ మెట్లెక్కిన రోడ్డు

- అసెంబ్లీకి చేరిన ఎడ్‌బిడ్ వ్యవహారం
- కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డును తవ్వివేశారని ప్రస్తావించిన ఎమ్మెల్యే రామారావు పటేల్

### గంజాయి నిర్మూలనకు
## కఠిన చర్యలు

- శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేయాలి
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- గంజాయిపై ఉక్కు పాదం
- డీఎస్పీ జీవన్ రెడ్డి
- ఐదుగురి అరెస్టు
- గంజాయి, ఫోన్‌ల స్వాధీనం

4లో



గుడిహత్నూర్‌లో పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలిస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



# పిచ్చుకా.. ఏదీ నీ కిచ..కిచ..!

- అంతరించిపోతున్న పక్షిజాతి
- కొన్నేళ్లలో మొత్తం కనుమరుగు..
- రేడియేషన్, పొలాల్లో వాడుతున్న క్రిమిసంహారక మందుల ప్రభావం
- ఆందోళన చెందుతున్న పక్షి ప్రేమికులు
- సంరక్షించుకోవాలని పిలుపు
- రైతులతో విడదీయని అనుబంధం
- నేడు ఊర పిచ్చుకల దినోత్సవం

తెల్లవారకముందే చెట్లమీద కిచకిచలు పలుకుతూ సూర్యోదయానికి స్వాగతాలు.. అందరూ పనులకు సమాయత్తం కావాలన్న సూచనలు.. పంట చేళ్లలోనూ, కల్లాలలోనూ.. ఇంటి ముంగిట వాటి కిచకిచరావాలె.. పిల్లలకు, పెద్దలకు వాటి అరుపులు ఉత్సాహం.. ఆనందాన్ని కనిపించేది.. అవే పిచ్చుకలు. ఒకనాడు పల్లె, పట్టణం అన్న తేడాలు లేకుండా అంతటా తమదే రాజ్యం అన్న చందంగా వ్యవహరించేవి. రైతన్న పంట పండగానే వరి, జొన్న, సజ్జ వంటి కంకులను తనకు మేలు చేస్తున్న ఊర పిచ్చుకల కోసమని తన ఇళ్లలో వేలాడదీసేవారు. అటువంటి ప్రాధాన్యత కలిగిన పిచ్చుకలు నేడు తమ ఉనికిని కోల్పోతూ అక్కడక్కడ మాత్రమే కనిపిస్తున్నాయి.. ప్రకృతిలో మానవ జీవితంతో విడదీయని అనుబంధాన్ని కలిగి ఉండే ఊర పిచ్చుకల దినోత్సవం సందర్భంగా 'ప్రభాత సమాచారం' కథనం11లో



# అసెంబ్లీ మెట్లెక్కిన ఓ రోడ్డు కథ

- అసెంబ్లీకి చేరిన ఎడ్ బిడ్ రోడ్డు వ్యవహారం..
- కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డును తవ్వివేశారని ప్రస్తావించిన ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్
- ఈ విషయంపై పంచాయతీరాజ్ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన..
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దృష్టికి కూడా తీసుకెళ్లామన్న ఎమ్మెల్యే..
- ఎడ్‌బిడ్ గ్రామంలో రోడ్డు తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్..



ముథోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఉన్న రోడ్డును కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్ట రాజ్యాంగ తవ్వరని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మంగళవారం అసెంబ్లీలో జీరో అవర్‌లో ప్రస్తావించడం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. ఎడ్ బిడ్ గ్రామంలో బస్టాండ్ బైపాస్ రోడ్డును గత మూడు రోజుల క్రితం కాంగ్రెస్ కార్యకర్తలు తవ్వారు. అయితే ఈ విషయంపై పంచాయతీరాజ్ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఎమ్మెల్యే అసెంబ్లీలో ఆరోపించారు. ఈ విషయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వం ఆస్తిని ఇష్టం రాజ్యంగా తవ్వటం సరికాదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోడ్డు తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతో ఈ విషయం హాట్ టాపిక్‌గా మారింది.

**ముథోల్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ముథోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో పంచాయ తీరాజ్ శాఖ పరిధిలో ఉన్న రోడ్డు తవ్విన ఘటనను రాష్ట్ర అసెంబ్లీ వరకు మంగళవారం ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తీసుకెళ్లారు. అయితే ఈ విషయం తీవ్ర చర్చకు దారి తీసింది. కాంగ్రెస్ కార్యకర్తలే ఇష్టరాజ్యంగా రోడ్డు తవ్వరని ఎమ్మెల్యే ఆరోపించారు. దీంతో ఈ విషయానికి ప్రాధాన్యత ఏర్పడింది. పూర్తి వివరాల్లోకి వెళితే... ఎడ్ బిడ్ గ్రామంలో బస్టాండ్ బైపాస్ రోడ్డు పై సిసి రోడ్డు, మురికి కాలువల నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకింద జిల్లా కలెక్టర్ ఇటివలే సుమారు 17.70 లక్షలు మంజూరు చేశారు. అయితే ఈ పనులను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు యువకులు చేయడానికి ముందుకు వచ్చారని పలువురు పేర్కొన్నారు. అయితే ఈ రోడ్డు గతంలో బీటీ రోడ్డుగా ఉండేది. దీనిపై పెద్ద గుంతలు పడడంతో వర్షపు నీళ్ళు నిల్వ ఉండడంతో ప్రతిసారి మొరం పోయడంతో రోడ్డు ఎత్తు పెరిగిపోయింది. దీంతో వర్షాకాలం రోడ్ కి ఇరువైపులా ఉన్న ఇంటి యజమానులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ రోడ్డుపై సిసి రోడ్డు, మురికి కాలువ నిర్మించాలంటే ఎత్తును తొలగించి పనులు చేపట్టాలని ఇంటి యజమానులు కరాకండిగా చెప్పేశారు. దీంతో రోడ్ ఎత్తులు తొలగించి సీసీ రోడ్డు వెయ్యాలని ఈనెల 5వ తేదీన పంచాయతీ రాజ్ అధికారులకు వినతిపత్రం అందజేశామని వారు తెలిపారు. అయితే రోడ్డు ఎత్తుగా ఉండడంతో మొరంను జెసిపి సాయంతో తొలగించారు. దీంతో గతంలో అడ్డగోలుగా వేసిన మిషన్ భగీరథ పైపులు పగిలిపోవడంతో నీటి లీకేజీలు ఏర్పాడి ఈ రోడ్డు గుండా వాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తాయి. దీంతో ఈ విషయం ఎమ్మెల్యే వరకు వెళ్ళింది. ఎమ్మెల్యే వెంటనే పంచాయతీరాజ్ అధికారులకు ప్రశ్నించారు. రోడ్డు తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు. అయినా సంబంధింత అధికారులు పట్టించుకోకపోవడంతో తాజాగా మంగళవారం రాష్ట్ర అసెంబ్లీలో జీరో అవర్లో ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ ఆస్తిని కాంగ్రెస్ కార్యకర్తలు తవ్వడంపై అభ్యంతరం తెలిపారు. రోడ్డు తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అసెంబ్లీలో ఈ ఘటనను ప్రస్తావించడంతో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం సంబంధిత అధికారులకు ఇరకాటంలో నెట్టింది అన్న వాదనలు లేకపోలేదు. రాజకీయాలకు కేంద్ర బింధువైన ఎడ్ బిడ్ గ్రామంలో ఈ రోడ్డు వ్యవహారం ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి మరి..!

## కంటి వైద్య శిబిరానికి స్పందన



**కాగజ్‌నగర్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకట లక్ష్మీ - చంద్రయ్య మెమోరియల్ సర్విస్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనితల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితం కంటి పరీక్షలకు 26 మంది హాజరు కాగా వారిలో 11 మందికి శస్త్ర చికిత్స అవసరమని ఈ సందర్భంగా కంటి పరీక్షలకు వచ్చిన వృద్దులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ లు చేపిస్తామని ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ వెంకటేష్, శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్చార్జి గోపి పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 24న వాలీబాల్ టోర్నమెంట్

**ఆసిఫాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఈ నెల 24 నుండి మూడు రోజుల పాటు కౌటాల పోలీస్ స్టేషన్ వేదికగా నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ తమ గ్రామాల నుండి ఒక్క టీం ని ఏర్పరచుకొని టీం కి సంబంధించిన వివరాలను ఈ నెల 22 శనివారం లోపు, 84669 43511 (కౌటల పోలీస్ స్టేషన్) నెంబర్‌కి కాల్ చేసి తెలపాలన్నారు. గెలుపొందిన మొదటి మూడు టీమ్స్‌కి ప్రైజ్ మనీ, ప్రశంస పత్రాలు అందజేయనున్నట్లు ఎస్పీ తెలిపారు.

## తాగునీటి ఎద్దడిని పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



**బోథ్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి ఎద్దడిని పరిష్కరించాలని, ఈ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని, ఉపాధి హామీ పని దినాలు పెంచాలని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల బృందం ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షాని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరా పెంచాలని ప్రస్తుతం వస్తున్న నీరు మానవ అవసరాలకు, పెంపుడు జంతువులకు సరిపోవటం లేదని, గ్రామాలకు దగ్గర అందుబాటులో ఉన్న రైతుల పొలాలలో నుంచి నీటిని గ్రామ ప్రజల అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కలెక్టర్‌కు కోరారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమురం సత్యవతి కోటేశ్వర్, అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ పిఎసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఆస్తి పన్ను వసూలు లక్ష్యం సాధ్యమయ్యేనా !

**మంచిర్యాల, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు ఇంకా 12 రోజులే ఉంది. ఈ లోగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో వంద శాతం ఆస్తిపన్ను వసూలు లక్ష్యాన్ని చేరుకోవడం సందేహంగానే ఉంది. మంచిర్యాల మున్సిపాలిటీ జనవరి 27 నుంచి కార్పొరేషన్‌గా మారడం, ఇందులో నస్పూర్ మున్సిపాలిటీతో పాటు హాజీపూర్ మండలంలోని ఎనిమిది గ్రామాలు విలీనమయ్యాయి. ఈ ప్రాంతాల్లో పన్ను వసూళ్ల కోసం కార్పొరేషన్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో 45327 భవనాలు ఉన్నాయి. వీటిలో 41479 నివాస భవనాలు, 1977 కమర్షియల్ భవనాలు, 1871 మిక్సడ్ ఉపయోగిత భవనాలున్నాయి. వీటి మీద ఏడాదికి రూ. 26.87 కోట్లు పన్ను వసూలు లక్ష్యంగా ఉండగా ఇప్పటివరకు కేవలం రూ. 11.93 కోట్లు (44.35 శాతం) మాత్రమే వసూలు చేశారు. మార్చి నెలాఖరులోగా సాధ్యమైనంతగా ఆస్తిపన్ను వసూలు చేయడంపై కార్పొరేషన్ అధికారులు దృష్టి నిలిపారు. కార్యాలయంలోని అన్ని విభాగాల్లో పని చేస్తున్న అధికారులు, సి బ్బందిని పన్ను వసూళ్లకోసం నియమించారు. ఆస్తిపన్ను వసూలుకోసం ప్రతిరోజూ ఉద యం 8 గంటలకే విధుల్లో వెళ్లి పన్ను బకాయి ఉన్న భవనాల యజమానులను నేరుగా కలిసి పన్నులు చెల్లించాలని కోరుతున్నారు. మొండి బకాయిదారులకు ఇప్పటికే రెడ్‌నోటీసులు అందించారు. ఇంటింటికీ చెత్తను సేకరించే వాహనాల ద్వారా మైకులలో ప్రచారం చేస్తున్నారు. పట్టణంలోని 15 ప్రధాన కూడళ్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మార్చి నెల మొద టి వారం నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న అధికారులు పన్ను చెల్లించని భవన యజమానుల ఆస్తుల జప్తుకు నిర్ణయం తీసుకున్నారు. స్పందించని యజమానులకు సంబంధించిన ఇండ్లు, దుకాణాలకు తాళాలు వేస్తున్నారు. ఇంట్లో ఉన్న టీవీ, సోఫా, ఫ్రిజ్‌లు తీసుకువెళ్తామని ముందస్తు హెచ్చరికలు జారీచేస్తున్నారు. పలు చోట్ల అధికారులతో వాదనలకు దిగుతున్నారు.





## ఉపాధిహామీ పనులను త్వరగా పూర్తి చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో చేపట్టిన మెటీరియల్ కంపోనెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, డిప్యూటీ ఈ. ఈ.లు, ఎ.ఈ. ఈ.లతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద 43 కోట్ల రూపాయల వ్యయంతో మెటీరియల్ కంపోనెంట్ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఇప్పటి వరకు 22 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో సిసి రోడ్లు, గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్ర భవనాలు, పాఠశాలల ప్రహారీగోడలు, పశువుల పాకలు, మేకల షెడ్లు, ఇంకుడు గుంతలు, నర్సరీలు తదితర పనులు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2 వేల 50 పనులు మంజూరు కాగా ఇప్పటి వరకు 1 వేయి 617 పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులను ఈ నెల 20వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్మోహన్ రావు, అధికారులు పాల్గొన్నారు.



# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేయాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - రహదారి ప్రమాదాలను అరికట్టే దిశగా కృషి చేయాలి**
**- ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించాలి - ఆదిలాబాద్, గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన ఎస్పీ**

**ఆదిలాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)** మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, గుడిహత్నూర్ మండల పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు. మొదటగా జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన ఇరువురు అధికారులు, పోలీస్ స్టేషన్ను పరిశీలించి పరిశుభ్రతపై పరిశోధనలు చేశారు. గుడియత్నూర్ పోలీస్ స్టేషన్ పరిశీలించిన జిల్లా ఎస్పీ రహదారి ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఉండాలని సూచించారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాల నిర్వహించకుండా నిఘా వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో సందర్శించి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకై పోలీసు యంత్రాంగం అహర్నిశలు పనిచేయాలని సిబ్బందికి తెలియజేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో సందర్శించిన జిల్లా ఎస్పీ ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ లలో రిసెప్షన్ మేనేజ్మెంట్ సక్రమంగా నిర్వహిస్తూ బాధితుల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించే దిశగా ప్రణాళికను అవలంబించాలని సూచించారు. ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కరుణాకర్ రావు, ఇచ్చోడా సిఐ భీమేష్, ఎస్సైలు కే మహేందర్, కే విష్ణు ప్రకాష్, శ్రీ సాయి, మధు కృష్ణ, ఆర్ఎస్ఐ రవీందర్ సిబ్బంది పాల్గొన్నారు.






## ఇంటివద్దకే 'భద్రాద్రి' కల్యాణం తలంబ్రాలు

### ఆర్టీసీ కార్గో బుకింగ్ సేవలు ప్రారంభం



**మంచిర్యాల, మార్చి 18 (ప్రభాత సమాచారం)** ఏప్రిల్ 6న భద్రాచలం ఆలయంలో నిర్వహించే సీతారామ కల్యాణానికి సంబంధించిన ముత్యాలతో కూడిన తలంబ్రాలను ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటి వద్దకే పంపిణీ చేసే సేవల బుకింగ్‌ను మంచిర్యాల డిపో మేనేజర్ ఎస్ జనార్దన్ ప్రారంభించారు. ముందుగా ఆయన తలంబ్రాలను బుక్ చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ సీతారాముల కల్యాణ వేడుకలను నేరుగా వెళ్లలేని వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 6వ తేదీలోగా మంచిర్యాల, పరిసర ప్రాంతాల ప్రజలు తమ పేరు, ఇంటి చిరునామాను తెలియజేస్తే రూ. 151 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు లాజిస్టిక్ ఇన్‌చార్జి ఫోన్ నంబర్ 7382841860, డీఎంటీలు 9866771482, 9154298541 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ దేవపాల, అకౌంట్స్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, కార్గో సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

**బెజ్జూర్, మార్చి 18 (ప్రభాత సమాచారం)** బెజ్జర్ మండల కేంద్రంలోని బాలికల విద్యాలయంలో 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు మంగళవారం వ్యక్తిత్వ వికాసంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అరుణ అధ్యక్షణ జరిగిన సదస్సులో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మోటివేషనల్ స్పీకర్ రమేష్ విద్యార్థులకు పలు విషయాలను వివరించారు. ఆత్మ విశ్వాసంతో ముందు అడుగు వేస్తే విజయం వరిస్తుందని, ప్రతి విద్యార్థికి లక్ష్య నిర్దేశం ఉండాలని, దీనికి క్రమశిక్షణ ముఖ్యమని, క్రమశిక్షణతో పాటు సమయపాలన పాటించాలన్నారు. ఒత్తిడిని జయించడానికి ప్రతి విద్యార్థి ఫీజికల్ రిలేక్సషన్, మెంటల్ రిలేక్సషన్




ఎమోషనల్ రిలేక్సషన్ అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

**ఆసిఫాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)** యువకులు, విద్యార్థులు బెట్టింగ్ యాప్స్, గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్సలలో బెట్టింగ్‌కి పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన



శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు హెచ్చరించారు. సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందని, ప్రతి ఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారు, ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్‌లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్‌లో పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారన్నారు. బెట్టింగ్ యాప్‌లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం కష్టం అవుతుందన్నారు. యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌కి బానిసలుగా మరి అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బెట్టింగ్ యాప్సలలో బెట్టింగ్‌కి పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.



## కారుణ్య నియామకాల పత్రాలు అందజేత

**మందమర్రి, మార్చి 18 (ప్రభాత సమాచారం)** మందమర్రి ఏరియాలోని జీఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 40 మందికి కారుణ్య నియామక పత్రాలను ఏరియా జిఎం దేవేందర్ అందజేశారు. అనంతరం జిఎం మాట్లాడుతూ ఏరియాలో ఇప్పటివరకు 1972 మందికి కారుణ్య నియామకల ద్వారా ఉద్యోగాలు ఇప్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఉద్యోగులు విధులకు గైర్హాజరు కాకుండా బొగ్గు ఉత్పత్తికి సహకరించాలని సూచించారు.

## లక్ష్యంతో చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**కాగజ్‌నగర్, మార్చి 18 (ప్రభాత సమాచారం)** దాహేగం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫేర్వెల్ అన్వాల్ డే కార్యక్రమం నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ - కొత్తపల్లి పరమేశ్వర చారీ పాల్గొన్నారు. ముందుగా దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన మెటిరియల్ అందించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి జీవి తంలో క్రమశిక్షణ అనేది ముఖ్యపాత్ర పోషిస్తుంది, సమయస్పూర్తితో ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనుంజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.




## కుష్టు వ్యాధి సర్వేకు సహకరించాలి

### కుష్టు నివారణ అధికారి డాక్టర్ గజానన్

**ఉట్నూర్, మార్చి 18 (ప్రభాత సమాచారం)** కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం లో భాగంగా ఈ 30వ తేది వరకు ఆశా కార్యకర్తలచే నిర్వహించనున్న ఇంటింటా సర్వేకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా కుష్టు నివారణ అధికారి డాక్టర్ గజానన్ సూచించారు. మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని పలు కాలనీలతో పాటు శ్యాంపూర్‌లో చేపట్టిన సర్వేను ఆయన పరిశీలించారు. సర్వేలలో ఆశా కార్యకర్తలకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2027 సం వత్సరం కల్లా భారతదేశాన్ని కుష్ఠురహిత దేశంగా మార్చేందుకు ప్రతి ఏటా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తిం చేందుకు ఆశా కార్యకర్తలు చేత ఇంటింటా సర్వే నిర్వ హించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సర్వేలో భాగంగా ఆశా కార్యకర్తలు తమకు కేటాయించిన ఇండ్లను సందర్శించి ప్రతి ఒక్కరిని పరీక్షిస్తారని అన్నారు. అనుమానితుల పేరు నమోదు చేసుకొని సమీప ఆసుపత్రులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. శరీరంపై పాలిపోయిన రాగి రంగు మొద్దు బారిన మచ్చలు, కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు రావడం వంటి లక్ష ణాలు



ఉన్నవారు తమ ఇంటికి వచ్చే ఆశా కార్యకర్త లకు స్వచ్ఛందంగా చూపించుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ పారా మెడికల్ అధికారులు వామన్ రావు, రమేష్, హేచ్ ఈ లు నూర్ సింగ్, వైద్య ఆ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు

**ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి - ఐదుగురి అరెస్టు, కేసు నమోదు**

**35 గ్రాముల గంజాయి, ఐదు సెల్‌ఫోన్‌ల స్వాధీనం**




**ఆదిలాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
యువత గంజాయి మత్తు బారిన పడకుండా తల్లిదండ్రులు వారిపై శ్రద్ధ వహించాలని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ మంగళవారం ఐదుగురిపై కేసు నమోదు చేయబడిందని అందులో ఇద్దరు గంజాయి అమ్మేవారు, ఒక గంజాయి ని పండించేవాడు, ఇద్దరు గంజాయి సేవించేవారు ఉన్నారని తెలిపారు. వీరి వద్దనుండి 35 గ్రాముల గంజాయి, 5 మొబైల్ ఫోన్లో స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. గంజాయి అమ్మిన సేవించిన చట్టప్రకారం నేరమని ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ గంజాయిని ఆదిలాబాద్ జిల్లా లో రూపుమాపాలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ యంత్రాంగం క్రిత నిశ్చయంతో పనిచేస్తుందని తెలిపారు. గంజాయిని అమ్మిన, పండించిన, రవాణా చేసిన, కలిగి ఉన్న, సేవించిన ప్రతి ఒక్కరు చట్టం దృష్టిలో నేరస్థులే అని తెలిపారు. అరెస్ట్ అయిన నిందితుల వివరాలు (ఏ-1) కృష్ణ పల్లి వంశీ , వెంకటేష్, కొత్తపేట గ్రామం, ఎండపల్లి మండల్, జగిత్యాల జిల్లా. (గంజాయి వ్యాపారస్తుడు.) (ఏ-2) కృష్ణపల్లి మల్లేష్ రాజయ్య, కొత్తపేట గ్రామం, ఎండపల్లి మండల్, జగిత్యాల జిల్లా. (గంజాయి వ్యాపారస్తుడు.) (ఏ-3) కుమురు మహదు పక్రూ, లింగుగూడ గ్రామం ఆదిలాబాద్ రూరల్ మండలం. (గంజాయి పండించే వ్యక్తి) (ఏ-4) తుల్జాపూరి అజయ్, శాంతినగర్ ఆదిలాబాద్, (ఏ-5) అలాల్ తిరుమలేష్, శాంతినగర్ ఆదిలాబాద్, (గంజాయి సేవించే వ్యక్తి) వీరిపై ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ సునీల్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్ఐ అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ రికార్డులో స్థానం
# జిల్లాకే గర్వకారణం

**ఆసిఫాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీ గిరిజనుల సంప్రదాయమైన గుస్సాడీ నృత్య ప్రదర్శన గిన్నిస్ బుక్లో స్థానం సంపాదించుకోవడం జిల్లాకే గర్వకారణమని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో తిర్యాణి మండలం దంతనపల్లి గ్రామానికి చెం దిన భీమయ్య కొలాం గుస్సాడీ బృందంతో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, గిరిజన సంఘాల నాయ కులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భా రత ప్రభుత్వం సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఢిల్లీలో 5 వేల మంది కళాకారులతో నిర్వహించిన కార్యక్రమంలో దంతనపల్లి పీవీటీజీ కొలాం గుస్సాడీ బృందం నృత్య ప్రదర్శన రికార్డు సృష్టించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం సంపాదించిందన్నారు. గిరిజనుల ఆ చారాలు, సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరా లకు అందించాలన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు అర్జు, ఆత్రం గంగారాం, మడావి భీమ్రావు, కుర్సింగ మోతీరాం, ఆత్రం సంతోశ్, చహకటి దసరు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం.. మహాదానం

**వాంకిడి, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
వాంకిడి మండల కేంద్రం ఇంద్రనగర్‌కు చెందిన వైరాగడే పద్మ అనే మహిళకు అత్యవసరంగా ఎం రక్తం అవసరం కాగా, విషయం తెలుసుకున్న డైలీ క్రికెట్ యూత్ సభ్యుడు చునర్కర్ సోను ఆసిఫాబాద్ లో మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో గల రక్త నిధి కేంద్రానికి వచ్చి రక్త దానం చేశారు. వారి కుటుంబ స భ్యులు ఆయనకు ప్రత్యే ధన్యవాదాలు తెలిపారు.

# పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి






## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి బోర్డు పరీక్షల నిర్వహణకు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 9129 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందుకుగాను 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9:30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల ప్రశ్న, జవాబు పత్రాల తరలింపు సమయంలో పోలీసు భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ పొట్లాలు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు జరిగే సమయాలలో కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని, 144 సెక్షన్ అమలు పరచి, పటిష్ఠ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రహరీ గోడలు లేని పరీక్ష కేంద్రాల వద్ద అదనపు భద్రత కల్పించాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆయా మార్గాల్లో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

అనంతరం పదవ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, పరీక్షలను నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షలను రాయబోవు విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేసే విధంగా వారిలో మానసిక స్థైర్యం నింపాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, డిఎంహెచ్ఓ రాజేందర్, విద్యుత్ శాఖ డిఈ వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అధికారులు పద్మ, లింబాద్రి, ప్రవీణ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వినూత్న ప్రయత్నం



**లక్ష్మణచందా, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
ఆరుగాలం కష్టించి పండించిన పంటలను రక్షించేందుకు రైతులు అనునిత్యం పడుతున్న కష్టాలు వర్ణా తీతం. నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం మునిపెల్లి గ్రామానికి చెందిన రైతు భీమేష్ భిన్నంగా ఆలోచించి తమ పంట పొలాలలో కోతుల బొమ్మలను పెట్టి పక్షులను భయపెట్టిస్తున్నాడు. తమ పొలం వైపు జంతువులు. పక్షులు రావడంలేదని ఆ రైతు పేర్కొన్నారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత



**ఖానాపూర్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో కడమంచి లక్ష్మణ్ నివాసంలో అక్రమంగా నిల్వ ఉంచిన 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని మంగళవారం పట్టుకున్నట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు. నిరుపేద ప్రజల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయించేందుకు ఇంటి వెనకాల ప్రహరీ వద్ద నిలువ ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# అధ్వానంగా మునిపెల్లి రహదారి

**లక్ష్మణచందా, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలంలోని మునుపెల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి కిలో మీటర్ మేర అధ్వాన స్థితికి చేరుకుంది. రాత్రి పగలు తేడా లేకుండా నడవలేని దుస్థితిలో ఉన్న ఈ రోడ్డును బాగు చేయాలని గ్రామస్తులు మంగళవారం కోరుతున్నారు. రోడ్డుపై నిత్యం ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. అధికారులకు తెలుపుతున్న ఫలితం లేదని చెబుతున్నారు.



# బాసర ఆలయ అభివృద్ధికి నిధులివ్వండి



**చెరువుల మరమ్మతుకు నిధులు ఇవ్వండి**

**అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే రామారావు పటేల్**

**ముథోల్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
బాసర ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ కోరారు. మంగళవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రూ.50 కోట్లు మంజూరు చేస్తే అందులో 42 కోట్ల రూపాయలను ఈ ప్రభుత్వం వెనక్కి తీసుకుందని, ఆ రూ. 42 కోట్లను మంజూరు చేసి అభివృద్ధి పనులను ప్రారంభించాలని కోరారు. దక్షిణ భార తదేశంలోనే ఏకైక చదువుల తల్లి కొలువైన బాసర సరస్వతి దేవి అమ్మ వారి సన్నిధిలో 2027వ సంవత్సరంలో గోదావరి పుష్కరాలు రానున్న నేపథ్యంలో ముందస్తుగా అభివృద్ధి పనులు ప్రారంభిస్తే ఆ సమయానికల్లా పనులు పూర్తయ్యే అవకాశం ఉంటుందని కోరారు. అదే విధంగా ముథోల్ నియోజకవర్గంలో దెబ్బతిన్న దాదాపు వంద చెరువుల మరమ్మతుకు నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ కోరారు. భూగర్భ జలాలను కాపాడి సాగు, తాగు నీటి కష్టాలను తీర్చాలన్నారు. సంబంధిత మంత్రులు పట్టించుకుని నిధులు రిలీజ్ చేసి, అభివృద్ధి చేయాలని కోరారు. జీరో అవ ర్లో నియోజకవర్గ పలు సమస్యలను తెలిపారు. హిప్పెల్లి చెరు వు మరమ్మతుకు 60 లక్షల రూపాయల నిధులు, దొడర్న చెరువుకు 90 లక్షల రూపాయల నిధు లు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు ఫైనాన్స్ క్లియరెన్స్ కావడం లేదన్నారు. వీటిపై సంబంధిత శాఖ మంత్రి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకువస్తామని నోట్ చేసుకుంటున్నట్లు చెప్పారు.




# తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి



**నిర్మల్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ కూలీలకు ఉపాధి కల్పన, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు షెడ్యూల్ ప్రకారం ట్యాంకర్ల ద్వారా ప్రతి రోజూ త్రాగు నీటిని అందించాలన్నారు. బస్టాండులు , ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు సంయుక్తంగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని, త్రాగు నీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పశువులకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు బావులకు మరమ్మత్తులు చేయాలన్నారు. త్రాగు నీటి వృదాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట తాగు నీటి పైపులకు మరమ్మత్తులు చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనువైన స్థలాల గుర్తింపును వెంటనే పూర్తిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందుతాయనే భరోసా ప్రజల్లో కల్పించాలన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగివున్న ప్రతీ ఒక్కరికీ ఉపాధిని కల్పించాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున, ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో టెంట్లను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ పొట్లాలు సరిపడినన్ని ఉపాధి హామీ ప్రదేశాలలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైనచోట ఈజీఎస్ నిధుల ద్వారా మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టాలని తెలిపారు. అనంతరం పలు రెవెన్యూ అంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాల పరిధిల్లోని ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలు దరఖాస్తులు చేసుకున్న ఆదాయ, కుల, నివాస, తదితర పౌరసేవల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ వెంట వెంటనే పూర్తిచేయాలన్నారు. మండలాల వారిగా పెండింగ్ లో ఉన్న పలు పౌరసేవల ధ్రువీకరణ పత్రాల వివరాలను తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు వచ్చిన కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్లు, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, జెడ్పి సిఈఓ గోవింద్ పాల్గొన్నారు.

## బోరింగ్‌కు సన్మానం

**బోథ్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని మైసమ్మ కాలనీవాసులు బోరింగ్‌కు శాలువాతో సన్మానం చేశారు. బోథ్ పట్టణంలోని మైసమ్మకాలనీలో 1995వ సంవత్సరంలో కాలనీలోని నీటి సమస్యను గుర్తించి అప్పటి ప్రభుత్వం బోర్ వేయించింది. అప్పటి నుంచి ఇప్పటివరకు కాలనీతో పాటు చుట్టుపక్కల కాలనీవాసుల నీటి దాహర్తిని తీరుస్తున్న బోరుకు మైసమ్మ కాలనీ వాసులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు అంజన రాము, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయిస్తేనే విజేతలవుతారు



**కాసిపేట, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడిని జయిస్తేనే విజేతలుగా నిలుస్తారని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ అన్నారు. మంగళవారం మండలంలోని దేవాపూర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థినులతో ఆయన మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని పరీక్షలంటే భయం వీడాలన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. దేవాపూర్‌లోని నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పురుషోత్తం నాయక్, ఎంపీడీవో సత్యనారాయణసింగ్, ప్రధానోపాధ్యాయుడు రొడ్డ గోపాల్, కార్యదర్శి కవిత పాల్గొన్నారు.

**సంపూర్ణ అక్షరాస్యతకు అందరు సహకరించాలి...**
మండలంలో కొనసాగుతున్న అక్షరాస్యత కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరు సహకరించాలని అదనపు కలెక్టర్ మోతి లాల్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జరిగిన నిరక్షరాస్యులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 31తో నిర్దేశించుకున్న గడువు ముగిసిపోనుందని, వంద రోజుల అక్షరాస్యత కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరు భాగస్వాములు కావాలన్నారు. లీడ్ బ్యాంకు అధికారి తిరుపతి, తహసీల్దార్ భోజన్న, ఎంపీడీవో సత్యనారాయణ, పురుషోత్తం నాయక్, డీఆర్‌పీలు బండ శాంకరి పాల్గొన్నారు.



## వడదెబ్బకు గురికాకుండా
# జాగ్రత్తలు తీసుకోవాలి
### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
వేసవిలో వడదెబ్బకు గురికాకుండా విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనిఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మధ్యాహ్న సమయంలో విద్యార్థులు బయటకు వెళ్లకుండా ఇళ్లలోపలే ఉండి హోమ్ వర్క్ చేసుకోవడం, చదువుకోవడం లేదా నిద్రపోవ డం చేయాలన్నారు. ఎండలో క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి ఆ టలు ఆడటం వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వడదెబ్బకు గురైన వారికి ఎక్కువుగా జ్వరం, తలనొప్పి, నీంసం, కళ్లు తిరగడం, విరేచనాలు, వాంతులు, నోరు ఆరిపోవడం, అపస్మారక స్థితిలోకి వెళ్లడం, కలవరింతలు వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే చల్లటి, నీడ ప్రదేశంలోకి తీసుకెళ్లాలని, మెలకువలో ఉంటే ఉప్పు కలిసిన మజ్జిగ గానీ, ఓఆర్ఎస్ ద్రావణం గానీ తాగించాలన్నారు.చల్లటి నీటితో ముఖం కడగాలని, గాలి బాగా వచ్చే విధంగా ఫ్యాన కింద ఉండాలని, వీలైతే మాట్లాడిస్తూ ఉండాలన్నారు. అంతేగాక 108కి కాల్ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి తంలించాలన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు తీసుకొని వెళ్లాలన్నారు. గంటగంటకు ఒక గ్లాస్ నీరు తాగాలని, ఇంటిలో కిటికీలు తెరి చి ఉంచాలని, నల్లని బట్టలు వేయరాదని, కద్దరు బట్టలు వదులుగా ఉన్నవి వేసుకోవాలని సూచించారు. దూర ప్రయాణాలు చేయరాదని, గర్భవతులు, బాలింతలు, 10 సంవత్సరాలలోపు పిల్లలు, 60 సంవత్సరాలు పైబడిన వారు చాలా జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి సూచించారు.

## పదవ తరగతి విద్యార్థులు
# రాణించేలా తీర్చిదిద్దాలి
### ఆర్సీవో గోపీచంద్ రాథోడ్

**లక్షెట్టిపేట, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
పదో తరగతి వార్షిక పరీక్షల్లో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్సీవో గోపీచంద్ రాథోడ్ సూచించారు. మంగళవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రిన్సిపల్ ఛాంబర్‌లోకి వెళ్లి పలు రకాల రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులు టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చేవిధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ రోనాల్డ్ కిరణ్‌తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితురాలి రిమాండ్




**లక్షెట్టిపేట, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన కొత్త శ్యామల అనే మహిళ మెడలో బంగారు గొలుసు దొంగిలించిన నిందితురాలు సముద్రాల వసంతను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తర లించినట్లు సీఐ అల్లం నరేందర్ తెలిపారు. మంగళవారం ఆయన ఎస్ఐ సతీష్ తో కలిసి వివరాలను వెల్లడించారు. బాధితురాలు ఇంట్లో ఒంటరిగా ఉండటం గమనించిన ఎదురు ఇంట్లో ఉండే నిందితురాలు వ సంత ప్లాన్ ప్రకారం శ్యామల మెడలోని మూడు తు లాల బంగారు పుస్తెలు తాడు లాక్కొని పరారైనట్లు తెలిపారు. బాధితురాలు శ్యామల ఫిర్యాదు మేరకు పారిపోయిన మహిళను అదుపులోకి తీసుకుని గొలుసు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాం డుకు తరలించినట్లు వారు తెలిపారు.

# రాత్రంతా శిబిరంలోనే... వంటావార్పు




**మంచిర్యాల, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్-హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో 48 గంటల మహాధర్నా మంగళవారం ముగిసింది. రాత్రంతా శిబిరంలోనే బతుకమ్మ, తెలంగాణ దూంధాం ఆటపాటలతో నృత్యాలు చేశారు. మంగళవారం మధ్యాహ్నం వంటావార్పుతో నిరసన తెలియజేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వాలు పరిష్కరించాలని కార్యాలయంలో అధికారి సంతోష్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్-హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి భానుమతి, రాజమణి మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదిన వేతనాలు చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెర్కొన్న ప్రకారం రూ. 26వేల వేతనం చెల్లించాలని డిమాం డ్ చేశారు. ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ పథకం, మొబైల్ అంగన్‌వాడీ సెంటర్లను రద్దు చేయాలని, టీచర్స్, హెల్పర్స్‌లకు గ్రాట్యుటీ వర్తింపు పర్మినెంట్ చేయాలన్నారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, జిల్లా ఉపాధ్యాక్షులు ప్రకాష్, అంగన్‌వాడీ జిల్లా కమిటీ సభ్యులు పద్మా, విరోనిక, సంధ్యా, విక్టోరియా, పద్మ, సబితా, ప్రవీణ, అనురాధా, మహేశ్వరి పాల్గొన్నారు.



## 19 నుంచి వామనస్వామి పట్టాభిషేక మహోత్సవాలు

**ఆదిలాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

ఆర్యవైశ్యుల కులగురువు వామనాశ్రమ పీఠాధిపతి వామన స్వామివారి పట్టాభిషేక మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సంఘం పట్టణ అధ్యక్షుడు రాజేశ్వర్ మంగళవారం తెలిపారు. ఆదిలాబాద్ పట్టణానికి స్వామివారి రాక సందర్భంగా ఈ నెల 19న గోపాలకృష్ణ మఠం నుంచి కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు స్వాగత శోభాయాత్ర ఉంటుందన్నారు. 20న వాసవీమాత ఆలయంలో స్వామివారి పట్టాభిషేకం ఉంటాయన్నారు. ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## నల్లనేలలో భానుడి భగభగ

**బెల్లంపల్లి, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

సింగరేణి కార్మిక క్షేత్రమైన కోల్ బెల్ట్ ప్రాంతంలో ఎండలు మండుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని.. ప్రధానంగా ఉత్తర తెలంగాణ ముఖ్యంగా సింగరేణి జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రానున్న రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకుపైగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. మంచిర్యాల, జిల్లాల్లో ఎండ తీవ్రతతోపాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉన్నందున మరో 7 జిల్లాల్లోనూ శనివారం నుంచి ఎల్లో హెచ్చరికలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. కోల్ బెల్ట్ చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికులకు వర్క్‌షాప్

**నిర్మల్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో భవన నిర్మాణరంగం కార్మికులకు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు కల్పించాలని పలువురు కార్మిక సంఘ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జాతీయ భవన నిర్మాణం అకాడమీ, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆరు రోజుల వర్క్‌షాప్‌ను మంగళవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేశ్వర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రవాసీమిత్ర కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వదేశీ పరికిపండ్ల మాట్లాడుతూ.. భవన నిర్మాణరంగంలో స్థానిక మేసీలు, కార్మికులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో అవకాశం కల్పించాలని సూచించారు. స్థానిక కార్మికులు, మేస్త్రోత్రలకు నైపుణ్య శిక్షణ అందిస్తూ తక్కువ ఖర్చుతో స్థానిక వనరులను వినియోగించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను చేపట్టవచ్చని సూచించారు. మరో అతిథి అసిస్టెంట్ ఇంజనీర్ హెచ్.ఎ.షరీఫ్ మాట్లాడుతూ.. స్థానిక కార్మికులకు శిక్షణ ద్వారా నిర్మాణ కొలతలు, మౌలిక ఇంజనీరింగ్ సామర్థ్యాలను నేర్చుకుని న్యాక్ సంస్థ ద్వారా ధ్రువీకరణ పత్రం పొందితే భవిష్యత్తులో అనేక ప్రయోజనాలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు రమేశ్, మహేశ్, జిల్లాకు చెందిన పలువురు మేస్త్రులు, కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారందరికీ టీషర్టులు, బ్యాగులు, హెల్మెట్లు అందించారు. జాతీయ నిర్మాణ సంస్థ, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు.

# విద్యుత్ డిమాండ్‌కు తగినట్లుగా ఉత్పత్తి, రవాణా పెరగాలి

### సింగరేణి సీఎండి ఎన్.బలరామ్ నాయక్

**మంచిర్యాల, మార్చి 18 (ప్రభాత సమాచారం)**



తెలంగాణతో పాటు దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా పెంచాలని సింగరేణి సీఎండి ఎన్.బలరామ్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందరూ జీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సింగరేణితో ఇంధన ఒప్పందం ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు రోజుకు కనీసం 50 రేకుల వరకు బొగ్గును రవాణా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రక్షణతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. అలాగే ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్త చర్యలను పాటించాలన్నారు. ముఖ్యంగా చల్లటి నీటిని అందుబాటులో ఉంచడం, మజ్జిగ సరఫరా కు ఏర్పాట్లు చేసుకోవడం, రెస్టు షెల్టర్ల వద్ద కూలర్లను , అన్ని యంత్రాల్లో ఏసీ సరిగా పనిచేస్తుందా? లేదా? పరిశీలించాలన్నారు. రానున్న మూడు నెలల్లోనూ విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి, రవాణాకు విఘాతం కలగకుండా అన్ని కాంట్రాక్టులను ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ ఏడాది నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను ముందే చేరుకున్న కిష్టారం ఓసీ, పీకే ఓసీ-4, జీడీకే-5 ఓసీ, ఆర్జీ ఓసీ-2, ఆర్ కే -6 ఇంక్లైన్, ఆర్కే న్యూటెక్, ఎస్సార్పీ ఓసీ-2 గనుల అధికారులు, కార్మికులకు అభినందనలు తెలిపారు. కంపెనీ ఆస్తుల పరిరక్షణకు ఎస్టేట్స్, రక్షణ విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆక్రమణలు చేస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంపెనీలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి కూడా భోజన విరామం మినహా మిగిలిన 8 గంటల సమయాన్ని పూర్తిగా కంపెనీ అభివృద్ధికి, ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేసేలా ప్రతీ ఒక్క అధికారి చైతన్య పరచాలని సూచించారు.

విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వాళ్లు ఎవరైనా సరే ఉపేక్షించొద్దని సూచించారు. కంపెనీ మరో వందేళ్లు మనుగడ సాగించాలంటే పని సంస్కృతి మరింత మెరుగవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్టీపీపీలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ట్రయల్ రన్ విజయవంతం అవడం పట్ల సీఎండీ హర్షం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లోనే పూర్తిస్థాయిలో మిథనాల్ ఉత్పత్తి చేసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, అన్ని ఏరియాల జీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 'సీఎం ప్రజావాణి' అమలుపై సమీక్ష



**ఆసిఫాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో పైలెట్ ప్రాజెక్టా అమలు చేస్తున్న సీఎం ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ తీరుపై కలెక్టర్ రాజర్షి మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, ఫిర్యాదుల పరి ష్కార అధికారులు, ఐఎఫ్సీ డేటా ఎంట్రీ ఆపరేటర్లతో శిక్షణ, సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా అందిన దరఖాస్తులు.. వాటి డాటా ఎంట్రీ, పరిష్కారానికి చేపట్టిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. పైలెట్ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ శ్యా మలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, జెడ్పీ సీఈవో తేందర్రెడ్డి, ఆర్డీవో వినోద్ కుమార్ పాల్గొన్నారు.



# పీఎంశ్రీతో ఐసీడీఎస్ నిర్వీర్యం

**నిర్మల్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎంశ్రీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తలపెట్టిన 48 గంటల మహాధర్నా మంగళవారం కూడా కొనసాగింది. ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో అంగన్వాడీలు వంటావార్పు కార్యక్రమం నిర్వహించి సామూహిక భోజనాలు చేశారు. అనంతరం ర్యాలీగా కలెక్టరేటకు వెళ్లి కలెక్టరేట్ ప్రాంగణంలో బైఠాయించారు. తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్ అభిలాష అభినవ్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొమ్మెన సురేశ్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు ప్రతీనెల ఒకటో తారీకు జీతాలు, ఎండాకాలంలో మే నెల మొత్తం సెలవులు ప్రకటించాలన్నారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా ప్రవర్తిస్తుందన్నారు. ఐసీడీఎస్కు వ్యతిరేకంగా కేంద్రం చేసిన నిర్ణయాలకు రాష్ట్రంలో అమలు చేయాలని చూడడం అన్యాయమన్నారు. ఈ నిర్ణయంతో పేద ప్రజలకు, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు తీవ్రమైన నష్టం కలిగించాయన్నారు. ఎన్ఎస్ఈపీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. మొబైల్ అంగన్వాడీ సెంటర్ రద్దుచేసి ఐసీడీ సేవలు పాత పద్ధతిలో కొనసాగించాలని కోరారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం పర్మిట్ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో పొందుపర్చిన హామీల ప్రకారం మినీ టీచర్ నుంచి మెయిన్ టీచర్గా పదోన్నతి పొందిన అంగన్వాడీ టీచర్లకు పది నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. కార్యక్రమంలో అంగన్వాడీ యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లలిత, జిల్లా కోశాధికారి శైలజ, జిల్లా ఉపాధ్యక్షులు గంగామణి, రజియా విజయ, ప్రసాద, భాగ్య,వనజ, జిల్లా సహాయ కార్యదర్శి, భాగ్య, రేష్మ, విజయ పాల్గొన్నారు.

## చేపల వల చుట్టుకుని జాలరి మృతి

**సోన్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై గోపి తెలిపిన వివరాల మేరకు మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన సస్కిన్ సాయికుమార్ (28) మంగళవారం వృత్తిరీత్యా చేపలు పట్టేందుకు సరస్వతి కెనాల్క వెళ్లాడు. కాలువలో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు వల కాళ్లకు చుట్టుకోవడంతో నీటిలో మునిగి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## చికిత్స పొందుతూ మహిళ..

**ఆదిలాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మహారాష్ట్రలోని కిన్వట్ తాలుకా కొతారి గ్రామానికి చెందిన రాథోడ్ జాముబాయి (55) మృతి చెందినట్లు టూటౌన్ ఏఎస్సై ముకుందావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడంతో పెట్టుబడి కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో 16న రాత్రి పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

## నేషనల్ మార్ట్‌లో చోరీ

**ఆదిలాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని నేషనల్ మార్ట్‌లో చోరీ జరిగినట్లు ఎస్సై విష్ణు వర్ధన్ తెలిపారు. రోజు మాదిరిగానే నేషనల్ మార్ట్ సిబ్బంది సోమవారం రాత్రి తాళాలు వేసి ఇంటికి వెళ్లారు. మంగళ వారం ఉదయం వచ్చేసరికి సేఫ్టీలాకర్ ఓపెన్ అయి ఉండడంతో మేనేజర్ తుకారాం పోలీసులకు సమాచారం అందించాడు. లాకర్‌లో ఉన్న రూ. 4.82 లక్షలు చోరీకి గురయ్యాయని మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. సీసీపు టేజీలో లాకర్ ఓపెన్ చేస్తున్న దృశ్యాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయాలు

**లక్ష్మణచాంద, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన సంఘటన మండలంలోని కనకాపూర్ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన ఖాదీర్, కుభీర్ మండలానికి చెందిన సత్యనారాయణ మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనంపై ఖానాపూర్ వైపు నుండి నిర్మల్ వెళ్తుండగా నిర్మల్ నుండి కనకాపూర్ వైపు వస్తున్న ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఘటనలో ఖాదీర్, సత్యనారాయణకు తీవ్ర గాయాలు కావడంతో నిర్మల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# రంగనాయక ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలి



సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**బెజ్జూర్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని అతి పురాతన రంగనాయక ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని అసెంబ్లీ వేదికగా సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కోరారు. మంగళవారం అసెంబ్లీలో తెలంగాణ ధార్మిక ధర్మాదాయముల బిల్లు, రాష్ట్రంలోని దేవాలయంలో పై సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడారు. సిర్పూర్ నియోజకవర్గం లోని బెజ్జూర్ రంగనాయక దేవాలయం అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఇస్గం మల్లన్న ఆలయ కమిటీలో స్థానికులకు అవకాశం ఇవ్వాలన్నారు. టీటీడీ తరహాలో పరిఢవిల్లేందుకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సవరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. టీటీడీ అంటే నాకు అర్థమైందని వైటిడి అంటే ఏమిటో మంత్రి చెప్పాలన్నారు. వైటిడి రాస కోసం పెట్టారా అర్థం కావడం లేదన్నారు. 100 కోట్ల ఆదాయం ఉన్న దేవాలయాలకు బోర్డ్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి చెప్పడం జరిగిందన్నారు. వేములవాడ ఆలయం ఆదాయం 180 కోట్లు ఉన్నందున బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఉత్తర తెలంగాణలో వేములవాడ దక్షిణాదిలో కాశీగా పరిడవిలుతుందన్నారు. యాదగిరిగుట్ట బోర్డులో ఎస్టికి కూడా అవకాశం కల్పించాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పవిత్రమైన భావించే తిరుమల లడ్డూను కలుషితం చేయడం జరిగిందని అలాంటి పొరపాట్లు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం కామన్ గుడ్ ఫండ్ కింద నిధులు కేటాయించడం జరిగిందని ఇప్పుడు కూడా అదే విధంగా ఈ ప్రభుత్వం నిధులు విడుదల చేయాలన్నారు. గోవులను కాపాడేందుకు ఆలయాల ఆధ్వర్యంలో గోశాలలు ఏర్పాటు చేయాలన్నారు. వాటి నిర్వహణ దేవస్థానం చూసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. యాదగిరిగుట్ట విగ్రహ ప్రతిష్టాపన అనుకున్న స్థాయిలో జరగలేదని ఆస్థానం పండితులతో మరొకసారి విగ్రహ ప్రతిష్టాపన జరపాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని దేవాలయాలకు ధూప దీప నైవేద్యాల కోసం నిధులు మంజూరు చేయాలన్నారు.

## ఆసిఫాబాద్ నుండి హస్నాపూర్ రోడ్డు మరమ్మతులు చేయాలి

**ఆసిఫాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ నుండి హస్నాపూర్ గ్రామం వరకు ఉన్న ప్రధాన రహదారి అధ్వానంగా మారిందని, బీటీ రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి కోరారు. అసెంబ్లీలో సమావేశంలో ఆమె మాట్లాడారు. ద్విచ క్ర, భారీ వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కెరమెరి ఘాట్‌లోని 6కి.మీ రోడ్డు కోసం నిధులు మంజూరు చేయాలన్నారు.



## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ



**దస్తూరాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

కేసులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఖానాపూర్ సీఐ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం దస్తూరాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. నేరాలు జరగకుండా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, ట్రైనీ ఎస్ఐ కృష్ణారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## బాధితులకు సత్వర సహాయం అందించాలి

**ఆసిఫాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

సఖి కేంద్రానికి వచ్చే బాధితుల కు సత్వర సహాయం అందించేందుకు నిర్వాహకులు కృషి చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరీబాయి అన్నారు. జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రాన్ని మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించి, కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం మా ట్లాడుతూ సఖి కేంద్రం ద్వారా అందుతున్న సేవలపై ప్రతీ మండలంలో అవగాహన కల్పించాలన్నారు. బాధిత మహిళల రక్షణ, వారి సమస్యల పరిష్కారం కోసం నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం సిబ్బందిని ఈశ్వరీబాయిని సత్కరించారు. కార్యక్రమంలో జీసీడీవో శకుం తల, సిబ్బంది మమత, సుమలత, రమేశ్, సత్యశీల తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు

**ఆదిలాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

రిమ్స్ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న కాంట్రాక్ట్ వైద్యుల పోస్టుల నియామకానికి మంగళవారం డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ఇంటర్వ్యూ నిర్వహించగా 33 మంది హాజరయ్యారు. సైకాలజీ విభాగంలో ప్రొఫెసర్ పోస్టుకు ఒకరు, అసిస్టెంట్ ప్రొఫెసర్, పాథాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, సీనియర్ రెసిడెంట్కు ఒక్కొక్కరు చొప్పున హాజరైనట్లు డైరెక్టర్ తెలిపారు. పీడియాట్రిక్ విభాగంలో ఆరుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు సీనియర్ రెసిడెంట్లు, ఆప్తాల్మిక్లో ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నలుగురు ట్యూటర్లు, అనస్తీషియాలో ఒకరు అసోసియేట్, నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, టీబీసీడీలో ఒక సీనియర్ రెసిడెంట్, రేడియాలజీ విభాగంలో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్థోలో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ హాజరైనట్లు పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో మెడికల్ గ్యాస్ట్రాలజీలో ఒకరు అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్లాస్టిక్ సర్జరీలో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్, మైక్రాలజీలో నలుగురు, జనరల్ మెడిసిన్లో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ హాజరైనట్లు వివరించారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ఆదిలాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం, జొన్నల కొనుగోళ్ల పరిమితి పెంచడాన్ని స్వాగతిస్తూ జిల్లా కేంద్రంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాసేవ భవన్లో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి మా ట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువత జీవి తాల్లో వెలుగులు నింపేలా ప్రభుత్వం రాజీవ్ యువవికాసం ప్రవేశపెట్టిందని తెలిపారు.

## మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వద్దు



**ఆసిఫాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

నర్సరీల్లో పెంచుతున్న మొక్కల సంరక్షణలో సిబ్బంది అలసత్వం ప్రదర్శించొద్దని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. మండలంలోని బూర్గుడ గ్రామ పంచాయతీలోని నర్సరీని మంగళవారం పరిశీలిం చారు. పంచాయతీ నిర్వహణ రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో మొక్కల పెంపకంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతిరోజూ నీటిని అందించాలన్నారు. విత్తనాలు మొలకెత్తక పోవడంతో రెండు రోజుల్లో నివేదిక అందించాలని ఏపీవోను ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీ పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం 25 శాతం రాయితీ ప్రకటించిందని తెలిపారు. పంచాయతీలో 78 మంది దరఖాస్తుదారుల్లో కేవలం ముగ్గురు మాత్రమే ఆన్లైన్ ద్వారా నగదు చెల్లించారని తెలిపారు.

## అంగన్వాడీల వాంటా-వార్పు

**నిర్మల్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈ నిరసనలో భాగంగా వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు రూ. 26, 000 కనీస వేతనం చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందులో అంగన్వాడీ జిల్లా నాయకులు శ్యామల, జయ తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు మందలించారని యువకుడి ఆత్మహత్య

**జైపూర్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

ఖాళీగా ఉండకుండా ఏదైనా పని చేసుకోవాలని తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపం చెందిన ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మంచిర్యాల జిల్లాలోని శివ్వారంలో చోటు చేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల మేరకు శివ్వారం గ్రామానికి చెందిన గెల్లు ఐశక్క, దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె సంతానం. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. పెద్ద కుమారుడు రాకేశ్ (26) డిగ్రీ పూర్తి చేశాడు. కొంతకాలం ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేసి మానేశాడు. కొద్దిరోజులుగా ఇంటివద్దే ఉంటున్నాడు. దీంతో అతని తల్లిదండ్రులు ఏదైనా పని చేసుకోవాలని, లేదా వ్యవసాయం చూసుకోవాలని చెప్పడంతో మనస్తాపానికి గురయ్యాడు. సోమవారం పంట పొలం వద్దకు వెళ్లి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**నిర్మల్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ నగర్ కాలనీకి చెందిన చవాన్ కరణ్సింగ్ (22) మంగళవారం అదే కాలనీకి చెందిన స్నేహితులు సయ్యద్ అజీమ్, నర్సింగ్‌తో కలిసి బైక్‌పై సారంగాపూర్ మండలంలోని చించోలి(బి) గ్రామానికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో జిల్లా కేంద్రంలోని గండి రామన్న ఆలయ సమీపంలోకి రాగానే టిప్పర్ను ఓవర్ టేక్ చేసే ప్రయత్నంలో బైక్ అదుపుతప్పి ముగ్గురూ కిందపడిపోయారు. కరణ్ సింగ్‌తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సయ్యద్ అజీమ్, నర్సింగ్‌ను 108లో ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## నిధులు కేటాయించాలి

**ఆదిలాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

పార్లమెంట్ సమావేశాల్లో సీసీఐ పునఃప్రారంభానికి నిధులు కేటాయించాలని సీసీఐ సాధన కమిటీ కన్వీనర్ మల్లేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు సీసీఐ పునఃప్రారంభానికి ప్రయత్నించకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు.

# సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు



- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై ప్రత్యేక నిఘా
- వదంతులను వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు
- ప్రజలు సంయమనం పాటించాలి
- సందేహాలుంటే జిల్లా పోలీసులను సంప్రదించాలి

**ఆదిలాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

మత విద్వేషాలను రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వదంతులను వ్యాప్తి చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలు నమ్మవద్దని సమయమనం పాటిస్తూ ఉండాలని, ఎలాంటి సందేహాల కైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. అర్థరహితంగా ఇతర వర్గాలను కించపరిచేలా వాట్సాప్‌ల ద్వారా గాని, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లలో సోషల్ మీడియాలో పోస్టులను చేసిన వారిపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు అప్రమత్తంగా ఉంటూ మత విద్వేషాలను రెచ్చగొట్టే వారి ని కనుగొని వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు ఎలాంటి సమాచారానైనా జిల్లా పోలీసు యంత్రాంగానికి తెలియజేయాలని అత్యవసర సమయాలలో డయల్ - 100 వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా ఎవరిపై అసభ్యకరమైన పోస్టింగ్‌లు పెట్టడం కానీ, ఫొటోలు మార్ఫింగ్ చేసి అసభ్యకర పదజాలం వాడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణను చేపడుతుందని ఎస్పీ తెలిపారు.

# ఆదిలాబాద్‌లో గర్జించిన వందలాది మంది అంగన్వాడీలు

### కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన
### రోడ్డుపై బైఠాయించి.. నినాదాలతో హోరెత్తించి




**ఆదిలాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

అంగన్వాడీ సమస్యలను అసెంబ్లీలో చర్చించాలని చర్చించి పరిష్కరించాలని సిఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని అన్నారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో 48 గంటల మహాధర్నా, కలెక్టరేట్ ఎదుట నిర్వహించారు. సోమవారం ఉదయం నిరసన ప్రారంభమైంది. మధ్యాహ్నం, రాత్రి వేళల్లో అక్కడే వంటావార్పు నిర్వహించారు. అనంతరం ఆటపాటలతో నృత్యాలు చేసి రాత్రి అక్కడే బస చేసుర్వు నిరసన తెలిపారు. రెండవ రోజు మంగళవారం దీక్ష శిబిరం నుండి కలెక్టరేట్ గెట్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం అక్కడి బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హెూరెత్తించారు. దాదాపు గంట పాటు నిరసన తెలిపారు. అనంతరం వారి వద్దకు కలెక్టరేట్ సూపరింటెండెంట్ రాగా ఆమెకు వినతిపత్రం అందజేసి తమ సమస్యలను విన్నవించారు. అప్పుడు అంగన్వాడీలు తమ నిరసన విరమించి 48 గంటల ధర్నాకు ముగింపు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రయివేటీకరణ విధానాల ద్వారా ఐసిడిఎస్ క్రమంగా నిర్వీర్యం చేయాలని చూస్తుందన్నారు. ఇందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చిందని ఇది అమలు జరిగితే ఐసిడిఎస్ స్వతంత్రంగా ఉండదన్నారు. ఐసిడిఎస్‌లో అనేక మార్పులు చోటు చేసుకుంటాయని ఐసిడిఎస్ లేకుండాపోయే పరిస్థితి దారితీస్తుందని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీలందరూ ఐసిడిఎస్ పరిరక్షణ బలోపేతం కోసం పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తున్నారు కానీ కేంద్ర ప్రభుత్వం ప్రతీ ఏటా బడ్జెట్ లో ఐసీడీఎస్ కు నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తున్నదన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా గట్టిగా నిలబడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది కానీ ఆ అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలకు భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు. ఐసిడిఎస్ రక్షణకు వ్యతిరేకంగా అత్యధిక దుర్మారంగా కేంద్రం చేసిన నిర్ణయాలకు రాష్ట్రంలో అమలు చేయాలని చూడడం అన్యాయమన్నారు. పీఎం శ్రీ స్కూల్, సంచార అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తాయన్నారు. పేద పిల్లల ఆరోగ్య భద్రత, ప్రీ స్కూల్, గర్భిణీ స్త్రీల పౌష్టిక ఆహారం ప్రమాదంలో పడేస్తున్నారని అన్నారు. ఈ ఐసిడిఎస్ వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో వెంటనే ఆపాలని ఎన్ఈపి చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని అంగన్వా టీచర్స్ హెల్పర్స్ కు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని పర్మినెంట్ చేయాలని కోరుతూ 48 గంటల కార్యక్రమాన్ని నిర్వహించమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, ఎం.గంగన్న సహాయ కార్యదర్శి ఎస్.నవీన్ కుమార్, నాయకులు దర్శనాల నగేష్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు డీ.వెంకటమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు డీ. సునీత, జే.సుభద్ర పాల్గొన్నారు.



### పీఎం ఆవాస్ యోజన కింద
## తెలంగాణకు లక్ష ఇండ్లు

**కాగజ్‌నగర్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

పీఎం ఆవాస్ యోజన స్కీం కింద రాష్ట్రానికి లక్ష ఇండ్లు మంజూరు చేసేందుకు కేంద్రం అంగీకరించిందని కాగజ్‌నగర్ బీజేపీ మండల అధ్యక్షులు పుల్ల అశోక్ మంగళవారం తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కేంద్ర అర్బన్ హౌసింగ్ అధికారులతో సమావేశమైన స్టేట్ హౌసింగ్ ఆఫిసర్లు రాష్ట్రానికి అర్బన్, రూరల్ కేటగిరిలో ఇండ్లు శాంక్షన్ చేయాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఉట్నూర్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

శుభకార్యాలకు వెళ్లి వస్తూ మార్గమధ్యంలో మంగళవారం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. అటుగా వెళ్లిన ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం జైనూర్ మండలానికి చెందిన భిక్కు(46) ఉట్నూర్ మండలంలోని దంతాన్‌పల్లి గ్రామ సమీ పంలో జరిగిన శుభకార్యంలో పాల్గొన్నారు. అనంతరం తిరుగు ప్రయాణంలో మారుతిగూడ గ్రామ సమీపంలో ఎదురెదురుగా బైక్‌లు డీ కొట్టయి. ఈ ప్రమాదంలో భిక్కు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే 108 కు సమాచారం అందించడంతో వెంటనే స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ తరలించి చికిత్స మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు.

## పంట మార్పిడి పాటించాలి

**తాండూర్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

రైతులు పంట మార్పు విధానం పాటించి అధిక దిగబడులు సాధించాలని ఏవో సుష్మ అన్నారు. కొత్తపల్లి రైతు వేదికలో మంగళవారం పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు చెప్పే సూచనలు, పంట మార్పిడిలో భాగంగా రైతులు ఎక్కువగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తే రైతులు అధిక దిగుబడులు సా ధించవచ్చున్నారు. కార్యక్రమంలో ఏఈఓలు ధనలక్ష్మి, శంకర్, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

### తాగునీటి సమస్య
## తలెత్తకుండా చూడండి

**ఇంద్రవెల్లి, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

తాగు నీటి సమస్య రాకుండా చూడాలని గొండ్వాన పంచాయతీ రాయి సెంటర్ పెద్దలు కలెక్టర్ రాజర్షి షాను కోరారు. ఈ సందర్భంగా మంగళవారం రాయి సెంటర్ పెద్దలు జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలసి గొండ్వాన పంచాయతీ రాయి సెంటర్ ఆధ్వర్యంలో ఉమ్మడి నార్నూర్, గాదిగూడ మండలలు ఎదుర్కొంటున్నసమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు రాయి సెంటర్ పెద్దలు తెలిపారు. వివిధ గ్రామాల్లో మం జూరైన రోడ్డులను త్వరగా పనులు ప్రారంభించాలని, రోడ్డు లేని మారుమూల గ్రామాల రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు.

## మహాపూజ చేసిన శేఖర్ మహారాజ్

**నార్నూర్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ మండలంలోని ఉమ్రి గ్రామంలో మంగళవారం సామ్కిమాత మందిర 3వ వార్షికోత్సవ వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. పురాదేవి పీఠాధిపతి, బంజారా ధర్మ గురువు శేఖర్ మహారాజ్ హాజరై భోగ్ భండార్ సమర్పించారు. అనంతరం మహాపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ ధర్మ ప్రచారక్ ఆడే ప్రేమ్ సింగ్, రామ్ మహారాజ్ పాల్గొన్నారు.

# గనుల వేలంలో సింగరేణి పాల్గొనాలి



**కాసిపేట, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న మోసపూరిత కుట్రను రద్దుచేసి సింగరేణి టెండర్లలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. మంగళవారం మందమర్రి ఏరియా కాసిపేట గనిపై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్లో ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి, ఇల్లందు మైన్లకు సింగరేణి టెండర్లలో పాల్గొనవద్దని బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పడం జరిగిందన్నారు. తిరిగి అదే ప్రభుత్వం సింగరేణికి టెండర్ ఇవ్వకుండా ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మె చేసి హక్కులు సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేశ్, బ్రాంచి ఇన్చార్జి చిప్ప నర్సయ్య, గని ఫీట్ సెక్రెటరీ మినుగు లక్ష్మీనారాయణ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, నాయకులు నాగేశ్వరరావు, శ్రీహరి, రాజేందర్, సురేష్, సంతోష్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఆర్టీసీ డీఎం



**ఆసిఫాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.వి రాజశేఖర్ మంగళవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్, దోత్రే ను మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. అనంతరం ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా రవాణా శాఖ అధికారి రామచంద్ర నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలి శారు. ప్రజా రవాణా సంస్థను సక్రమంగా నడుపుతూ ప్రజల మన్ననలు పొందాలని కలెక్టర్ డీఎంకు సూచించారు.

# 'బీసీలకు రిజర్వేషన్లు చరిత్రాత్మక ముందడుగు'




**మంచిర్యాల, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం చరిత్రాత్మక ముందడుగు అని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నీలకంఠేశ్వర్ రావు, బీసీ జేఏసీ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్డేపల్లి మనోహర్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ సేవాదళ్, బీసీ సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వనజ, సంయుక్త కార్యదర్శి జంగు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బోనగిరి రాజిరెడ్డి, బీసీ జేఏసీ జిల్లా నాయకుడు డాక్టర్ రాజ్ కిరణ్, జిల్లా నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

### బీసీ రిజర్వేషన్ బిల్లుతో న్యాయం...

బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడంతో బీసీలకు న్యాయం జరుగుతుందని ఏఐసీసీ రాష్ట్ర ఓబీసీ కో-ఆర్డినేటర్ ముత్తినేని రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బిల్లును అమలు చేస్తే రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గాలకు సామాజిక న్యాయం సాధించేందుకు దోహదం చేస్తుందని తెలిపారు.

## యువకుడి ఆత్మహత్య

**దండేపల్లి, మార్చి 18 (ప్రభాత సమాచారం)**

'నా చావుకు భార్య, అత్తమామలే కారణం.. నా బిడ్డను మా అమ్మకు అప్పగించండి..' అంటూ ఓ యువకుడు సెల్ఫీ వీడియోలో పేర్కొంటూ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని వెల్గనూర్ గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కాంద్రపు అంజన్న (26) కాసిపేటకు చెందిన శిరీషను రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి వారం రోజుల క్రితం కూతురు జన్మించింది. దీంతో సోమవారం కూతురిని చూడడానికి అంజన్న కాసిపేటకు వెళ్లగా.. భార్య, అత్తమామలు దూషించారు. దీంతో ఆవేదనకు గురైన అంజన్న ఇంటికి వచ్చి సెల్ఫీ వీడియో తీసుకుంటూ తన ఆత్మహత్యకు కారకులు అంటూ భార్య, అత్తమామలు, పెద్దమనుషులు పలువురి పేర్లు పేర్కొన్నాడు. రాత్రి ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి భీమయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెల్లడించారు.

# స్పీడ్ పెంచిన రితికాసింగ్

చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్ లో సినిమాలు చేస్తుంది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంటుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్ గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా ఆకట్టుకుందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు. అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా రితిక షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.





# ప్రియాంకచోప్రా క్యారెక్టర్ లీక్..?

దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మాములుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరో సారి వెల్లడైంది. మహేష్ తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపూట్ జిల్లాలో జరుగుతుంది.





# షారుఖ్‌ఖాన్‌తో సుకుమార్ సినిమా?

పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు సుకుమార్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం సుకుమార్ ఎవరితో సినిమా చేయబోతున్నాడా అని మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ సినీ వర్గాల ప్రకారం సుకుమార్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ రామ్ చరణ్‌తో '17' చేస్తాడని అంటుండగా.. మరోవైపు 'పుష్ప 3' కథ రాసే పనిలో ఉన్నాడని టాక్ వినిపిస్తుంది. ఇదిలావుంటే.. ఈ రెండు కాకుండా మరో క్రేజీ పాన్ ఇండియా కాంబో తెరమీదకు వచ్చింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్, దర్శకుడు సుకుమార్ కలిసి ఒక ప్రాజెక్ట్ చేయబోతున్నారని ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం చేతులు కలపబోతున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే సుకుమార్ పేరు బాలీవుడ్‌లో మారుమోగడం ఖాయం. రూరల్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథతో ఈ సినిమా రాబోతుండగా.. భారీ బడ్జెట్ తో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌ను విలన్ పాత్రలో చూపించే ఆలోచనలో సుకుమార్ ఉన్నట్లు సమాచారం.



# అద్భుతాలు జరగాలని ఎదురుచూడొద్దు

విజయ్ వర్మతో బ్రేకప్ వార్తలతో ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉందీ మిల్కీబ్యూటీ తమన్నా. లస్ట్‌స్టోరీస్-2 చిత్రంలో వీరిద్దకూ కలిసి పని చేశారు. అలా ప్రేమలో పడినట్లు ఇద్దరూ చెప్పారు. కానీ ఇప్పుడు ఈ జంట అభిప్రాయ భేదాలతో విడిపోయారంటూ వార్తలొస్తున్నాయి. ఎప్పుడూ హాట్‌హాట్ ఫొటోలు, తన సినిమా అప్‌డేట్‌లను సోషల్ మీడియాలో షేర్ చేసే తమన్నా తాజాగా ఒక సందేశాత్మక పోస్ట్ పెట్టింది. జీవితంలో అద్భుతాలు జరగాలని ఎదురుచూడొద్దని ఆమె కోరారు. దాని బదులు మనమే అద్భుతాన్ని సృష్టించాలని అన్నారు. తమన్నా, నటుడు విజయ్ వర్మ రెండేళ్ల ప్రేమ బంధానికి ముగింపు పలికారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ ఆమె పెట్టిన ఈ సందేశం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. రవీనాటాండన్ నివాసంలో ఇటీవల జరిగిన హెూలీ వేడుకలకు సైతం వీరిద్దరూ విడివిడిగా వచ్చి వెళ్లారు. ఫొటోల్లోనూ ఇదే దూరం కనిపించింది. ఆమె షేర్ చేసిన ఫొటోల్లో విజయ్ లేడు. ఆయన పంచుకున్న ఫొటోల్లో ఆమె కనిపించలేదు. దీంతో వీరిద్దరూ విడిపోయారనేది నిజమేనని తెలుస్తోంది. దీనితోపాటు ఆమె తన స్నేహితులతో కలిసి పార్టీ చేసుకున్న ఫొటోలను సైతం అభిమానులతో పంచుకున్నారు. రాషా థడానీ, మనీశ్ మల్హోత్రలతో కలిసి దిగిన ఈ ఫొటోల్లో ఆమె ఆనందంగా కనిపించారు. తమన్నా పెట్టిన ఈ పోస్టులు చూసిన నెటిజన్లు లవ్ ఫెయిల్ అయిందనే బాధ నుంచి బయటకు వచ్చే ప్రయత్నాల్లో మిల్కీబ్యూటీ ఉందని భావిస్తున్నారు. బాలీవుడ్‌లో జరిగిన ప్రతి పార్టీ, సినిమా ఈవెంట్స్‌లో కలిసి సందడి చ్టేసవారు. తమన్నా. విజయ్ వర్మ. ఈ ఏడాదిలో వీరి పెళ్లి ఉంటుందని భావించిన తరుణంలో విడిపోయారనే కథనాలొచ్చాయి. ప్రస్తుతం తమన్నా 'ఓదెల 2' ఈవెంట్స్‌కు ఆమె ఒంటరిగా హాజరుకావడంతో ఈ ప్రచారం జరిగింది. పెళ్లి, కెరీర్ విషయంలో మనస్పర్థలు రావడంతోనే ఈ జంట ప్రేమకు ఫుల్‌స్టాప్ పెట్టేసినట్లు తెలుస్తోంది. తమన్నా పెళ్లికి ఓటు వేయగా.. విజయ్ మాత్రం అందుకు సముఖత వ్యక్తం చేయలేదట. వివాహానికి ఇంకాస్త సమయం కావాలన్నాడని బాలీవుడ్ టాక్.

# అత్యధికంగా పన్ను చెల్లించిన బిగ్‌బీ

బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. అత్యధిక పన్ను చెల్లిస్తున్న సెలబ్రిటీగా చరిత్రకెక్కాడు. 2024-2025 సంవత్సరానికి బిగ్ బీ అమితాబ్.. సుమారు 120 కోట్ల ఆదాయ పన్ను చెల్లించారు. పన్ను చెల్లింపుల్లో ఆయన షారూక్ ఖాన్, విజయ్‌లను దాటేశారు. గత ఏడాది షారూక్ ఖాన్ 92 కోట్ల ట్యాక్స్ చెల్లించారు. అయితే ఇప్పుడు ఆ రికార్డును బాలీవుడ్ నటుడు అమితాబ్ చెరిపేశారు. 82 ఏళ్ల ఆ స్టార్ నటుడు 2024-25 సంవత్సరానికి 120 కోట్ల పన్ను కట్టారు. కల్కి 2898 ఏడీ, వెట్టియాన్ చిత్రాల్లో అమితాబ్ నటనపై ప్రశంసలు కురిశాయి. బ్రాండ్ ఎండోర్స్‌మెంట్లతోనూ బిగ్ బీ ఆర్జన రెట్టింపు అయ్యింది. కౌన్ బనేగా కరోడ్‌పతి సీజన్ 16 ద్వారా కూడా ఆయన ఆదాయం పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వార కూడా అమితాబ్ తన ఆదాయాన్ని పెంచుకున్నది. చిత్రాలు, టాప్ బ్రాండ్లకు ప్రమోటర్‌గా అమితాబ్ అత్యధిక స్థాయిలో ఆర్జిస్తున్నారు. అయితే 2024-25 సంవత్సరానికి ఆయన సుమారు 350 కోట్లు ఆర్జించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన వ్యక్తుల్లో అత్యధికంగా ఆర్జిస్తున్న ఆర్టిస్టుగా అమితాబ్ నిలిచారు. పన్ను చెల్లింపుల్లో దేశ ప్రజలకు అమితాబ్ రోల్‌మోడల్‌గా ఉంటాడని ఓ వ్యక్తి తెలిపారు. సెక్షన్ 84, కల్కి 2898 ఏడీ సీక్వెల్‌లో కూడా అమితాబ్ నటిస్తున్నాడు.





# కరుణించేనా? భట్టి బడ్జెట్ ఆశలు నిధులిస్తారా..!

- నేడు బడ్జెట్ ప్రవేశపెట్టనున్న 'భట్టి'
- గతేడాది కేటాయింపులు అంతంతే
- మెరుగుపడని విద్య, వైద్యారోగ్యం, ఉపాధి
- అసంపూర్తిగా సాగునీటి ప్రాజెక్టులు
- వంతెనలు లేక రాకపోకలకు ఇబ్బందులు
- ఈ బడ్జెట్‌పైనే జిల్లావాసుల ఆశలు
- ఇప్పటికే ప్రతిపాదనలు పంపిన ఎమ్మెల్యేలు
- ఉమ్మడి జిల్లాపై వరాల జల్లు కురిపించేనా?

కాంగ్రెస్ సర్కార్ బుధవారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ పద్దు చదవనున్నారు. బడ్జెట్‌లో జిల్లాకు ఒనగూరే చర్యలు ఏవైనా ఉంటాయా.. అని జిల్లా ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. గతేడాది బడ్జెట్‌లో నామమాత్రంగా జిల్లాకు కేటాయింపులు జరిగినా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. నేటి బడ్జెట్‌పై జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రధానంగా ఏళ్లుగా ఎన్నో ప్రాజెక్టు పెండింగ్‌లో ఉన్నాయి. వాటికి నిధులు కేటాయిస్తారా.. అనేది చూడాల్సిందే. కొన్ని ప్రాజెక్టు అసంపూర్తిగా ఉండగా, మరికొన్ని ప్రారంభించాల్సి ఉంది. రహదారులు, బ్రిడ్జీల నిర్మాణంపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
కాంగ్రెస్ సర్కార్ బుధవారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ పద్దు చదవనున్నారు. బడ్జెట్‌లో జిల్లాకు ఒనగూరే చర్యలు ఏవైనా ఉంటాయా.. అని జిల్లా ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. గతేడాది బడ్జెట్‌లో నామమాత్రంగా జిల్లాకు కేటాయింపులు జరిగినా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. ఈ నేపథ్యంలో నేటి బడ్జెట్‌లో జిల్లాకు స్వాంతన లభించేలా కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి చేయూత ఉంటుందో.. లేదో చూడాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రధానంగా ఏళ్లుగా ఎన్నో ప్రాజెక్టు పెండింగ్‌లో ఉన్నాయి. వాటికి నిధులు కేటాయిస్తారా.. అనేది చూడాల్సిందే. కొన్ని ప్రాజెక్టు అసంపూర్తిగా ఉండగా, మరికొన్ని ప్రారంభించాల్సి ఉంది. రహదారులు, బ్రిడ్జీల నిర్మాణంపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. విద్య, వైద్య రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎలాంటి చర్యలు ఉంటాయో చూడాల్సిందే.

**ప్రాజెక్టులకు నిధులు మంజూరయ్యేనా..?**

తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో జైనథ్ మండలం కొరట గ్రామం వద్ద సరిహద్దు మహారాష్ట్రలోని చనాక మధ్యలో పెన్‌గంగా నదిపై ఇదివరకే బ్యారేజ్ నిర్మించారు. దీనికి సంబంధించి పంప్ హౌస్, ఎల్పీపీ కెనాల్ పనులు కూడా పూర్తయ్యాయి. నీటి ఎత్తిపోతలకు సంబంధించి ప్రయోగాత్మకంగా డ్రైరన్, వెట్రన్ కూడా నిర్వహించారు. ఇక ప్రధాన కెనాల్ నుంచి కాలువలు, ఉప కాలువల నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉంది. దీనికి సంబంధించి భూసేకరణతో పాటు నిర్మాణానికి సంబంధించి మరో రూ.250 కోట్లు అవసరమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ పనులు పూర్తయితే ఎల్పీపీ కాలువ ద్వారా 37,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే పరిస్థితి ఉంటుంది. పిప్పల్‌కోటి రిజర్వాయర్ నిర్మాణం కోసం మరో వెయ్యి ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. దీని నుంచి కొరాట-చనాకా కెనాల్ నిర్మించాల్సి ఉంది. తద్వారా లక్ష్యంలోని 13,500 ఎకరాల ఆయకట్టును కూడా స్థిరీకరించేందుకు దోహదపడుతుంది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలైన ఈ ప్రాజెక్టుపై ప్రస్తుతం నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రభుత్వం దీనికి నిధులు కేటాయిస్తుందా..? లేదా? అని జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు. అలాగే నేరడిగొండ మండలం కుప్టి గ్రామం వద్ద ప్రాజెక్ట్ నిర్మించాలని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచన చేసింది. 2018లో రూ.794 కోట్ల వ్యయంతో నిర్మించాలని అంచనా వేసినా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. పలుసార్లు ఈ ప్రాజెక్టుకు సంబంధించి అంచనా వ్యయాన్ని అధికారులు సవరిస్తూ వచ్చారు. తాజాగా ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.1,323 కోట్లకు చేరింది. త్వరలో నూతన ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం ఈ అంచనా వ్యయం మరింత పెరగనుంది. 5.30 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో ఈ ప్రాజెక్ట్ నిర్మించనుండగా, కడెం ప్రాజెక్ట్ కింద స్థిరీకరణకు నోచుకోని 25,267 ఎకరాలను సస్యశ్యామలం చేసే ఉద్దేశంతో దీనిని నిర్మించతలపెట్టారు. అయితే ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. అంతే కాకుండా ఇక్కడ నిర్మించే బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా రానున్న రోజుల్లో బోథ్ నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతిలో ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చనే ఆలోచన ఉంది. అలాగే కుంటాల జలపాతానికి ఏడాది పొడవునా నీటి కళ ఉండేలా ప్రణాళిక చేశారు. జిల్లా కేంద్రంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మధ్యలో ఈ పనులు వివిధ కారణాలతో ఆగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద ఈ ప్రాజెక్టుకు రూ.27 కోట్ల నిధులు రావాల్సి ఉంది. వాటికి సంబంధించి ఈ బడ్జెట్‌లో కేటాయింపులుంటాయని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు. అయితే ఇప్పటికే ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన అభివృద్ధి పనులకు





ప్రతిపాదనలు పంపారు. వాటికి బడ్జెట్‌లో మోక్షం లభిస్తుందని ఆశలు పెట్టుకున్నారు. అయితే జిల్లాలో ఆదిలాబాద్ నియోజకవర్గంలో బీజేపీ, బోథ్, ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండడంతో ఆయా నియోజకవర్గాల్లో కేటాయింపులపై సంబంధిత ఎమ్మెల్యేల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది. స్వల్పంగా నిధులు కేటాయించినా కూడా విడుదల చేయకపోవడంతో నిరుత్సాహం కనిపిస్తోంది.

**పొలాలకు రోడ్లు వేయాలి**

వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు సరైన రోడ్లు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం అసెంబ్లీలో అనేకసార్లు ప్రస్తావించి ప్రతిపాదనలూ అందజేశాం. బీటీ రోడ్లకు మరమ్మతు చేయాలి. వానాకాలం కంటే ముందే లోతట్టు ప్రాంతాల వద్ద బ్రిడ్జీలు నిర్మించాలి. కొరాట-చనాకాకు నిధులు విడుదల చేసి ప్రాజెక్టును పూర్తి చేయాలి. సాత్నాల ఆయకట్టు కెనాల్ లైనింగ్ పనులు చేపట్టాలి. ఇందుకు నిధులు కేటాయించాలి.

**– పాయల్ శంకర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే**

**బడుల్లో వసతులు కల్పించాలి...**

గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బెడ్లు లేక పలు పాఠశాలల్లో కింద పడుకుంటున్నారు. నియోజకవర్గంలో తాగు, సాగునీటి సమస్యలు పరిష్కరించాలి. కేసీఆర్ సర్కారు ప్రారంభించిన అనేక పథకాలను ఈ ప్రభుత్వం విస్మరిస్తోంది. వాటిని పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలి.

**– అనిల్ జాదవ్, బోథ్ ఎమ్మెల్యే**

## రూ.3 లక్షల స్వాహాకు స్కెచ్

**ఇతర గ్రూపునకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తూ దొరికిపోయిన అధికారి**

**నిలదీసిన మహిళా సంఘం సభ్యులు**

మంచిర్యాల, మార్చి 18 (ప్రభాత సమాచారం)
ఓ ఏపీఎం మహిళా సంఘాల సభ్యులను మోసం చేసి రూ. 3 లక్షలు కాజేసేందుకు స్కెచ్ వేసి విఫలమయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన శ్రీలక్ష్మి స్వయం సహాయక సంఘం సభ్యులు తమ అవసరాల కోసం స్త్రీనిధి ద్వారా రూ. 7 లక్షల అప్పు ఇవ్వాలని ఏపీఎం అశోక్‌ను కోరారు. ఇందుకు ఆయన ఒప్పుకున్నాడు. ఏడుగురు సభ్యులకు రూ. 7 లక్షలు ఇస్తానని చెప్పి.. వారిని కన్నెపల్లి బ్యాంకుకు పిలిపించాడు. రూ. 7 లక్షలకు బదులు రూ. 10 లక్షలు అప్పుగా చూపించి.. ఇందులో రూ. 3 లక్షలను భీమన్న ఎస్‌హెచ్‌జీ ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేశాడు. శ్రీలక్ష్మి ఎస్‌హెచ్‌జీకి చెందిన ఓ మహిళా సభ్యురాలి కుమారుడు దీనిని గమనించాడు. వాళ్లకు ఇవ్వాల్సినవి రూ. 7 లక్షలేనని, మీరు మరో రూ. 3 లక్షలు ఇతర గ్రూపు సభ్యులకు ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశాని నిలదీయగా, నీకు ఏం తెలియదంటూ బెదిరించి అక్కడి నుంచి పంపించాడు. బ్యాంకు నుంచి వీరాపూర్ చేరుకొని ఇతర సభ్యులకు తెలియజేయగా, శ్రీలక్ష్మి ఎస్‌హెచ్‌జీ సభ్యులు ఏపీఎం అశోక్‌ను నిలదీశారు. అయినా, వినకపోవ డంతో కన్నెపల్లి పోలీసులకు ఫోన్ చేయగా, విషయం బయ టకు పొక్కకుండా ఉండేందుకు ఏపీఎం అప్రమత్తమ య్యాడు. మిగతా డబ్బులు రెండు రోజుల్లో ట్రాన్స్‌ఫర్ చేస్తానని ఆయన ఒప్పుకోవడంతో సభ్యులు శాంతించారు. కాగా, ఏపీఎం డబ్బులను తన సొంతానికి వాడుకోవాలని అనుకోవడం విస్మయానికి గురి చేస్తున్నది. కుమ్రం భీం ఆసి ఫాబాద్ జిల్లాలో పనిచేస్తున్నప్పుడు అవినీతి ఆరోపణలు రావ డంతో, ఇటీవల భీమిని మండలానికి ఆయనను బదిలీ చేశా రు. అక్కడ కూడా అవినీతి ఆరోపణలు రావడంతో మంచి ర్యాల డీఆర్‌డీవోకు సరెండర్ చేశారు. అనంతరం కన్నెపల్లి లో పోస్టింగ్ ఇచ్చారు. అయినా ఏపీఎంలో మార్పు రాలేదని పలువురు పేర్కొంటున్నారు. ఏపీఎంతో పాటు ఇక్కడ పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్‌పైనా అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా, ఈ విషయంపై ఏపీఎం అశోక్‌ను వివరణ కోరగా స్పందించడానికి నిరాకరించాడు.



■ అంతరించిపోతున్న పక్షిజాతి ■ రేడియేషన్, క్రిమిసంహారక మందుల ప్రభావం
■ కొన్నేళ్లలో మొత్తం కనుమరుగు.. ■ ఆందోళన చెందుతున్న పక్షి ప్రేమికులు
■ సంరక్షించుకోవాలని పిలుపు ■ నేడు ఊర పిచ్చుకల దినోత్సవం

# కిల..కిల రాగాలేవి..?



ప్రకృతి, మానవునికి.. మానవునికి, పక్షులకు విడదీయరాని అనుబంధాలు.. ఒక్కొక్క పక్షిది ఒక్కొక్క రకమైన అనుబంధమైతే ఊర పిచ్చుకలది మానవుడితో విడదీయరాని అనుబంధం.. ప్రకృతిలో పక్షిజాతి, మానవజాతి ఏర్పడినప్పటి నుంచి ఈ అనుబంధం కొనసాగుతూ వచ్చింది.. మారుతున్న పరిణామాల నేపథ్యంలో మానవులకు, పక్షులకు మధ్య అనుబంధం తెగుతోంది.. ప్రత్యేకించి ఊర పిచ్చుకలు రైతులతో, రైతు కుటుంబాలతో ఉన్న అనుబంధం అంతా, ఇంతా కాదు... పిల్లలు, పెద్దలు అన్న తేడాలు లేకుండా అందరి మధ్య తమదైన ప్రత్యేకతను చాటుతూ రివ్వురివ్వున ఎగురుతూ ఉండేవి.. పంటలు పండగానే రైతన్నలు తమకు అన్ని విధాలా మేలు చేస్తున్న పిచ్చుకలు ఆకలితో ఇబ్బందులు పడకూడదని జొన్న, వరి, సజ్జ వంటి కంకులను తమ ఇళ్లలో వేలాడదీసేవారు.. ఆ గింజలు తిని ఆ ఇంటి ముంగిట ఉన్న తొట్లలో లేదా, కుండలలో ఉండే నీటిని తాగి ఆనందించేవి. ఆపై చేదురుబావుల వద్దకు చేరుకొని వేసవిలో అక్కడ నిలువ ఉండే నీటిలోనూ, పారే కాలువలోనూ మునిగి తేలుతూ చేసే సందడి అంతా ఇంతాకాదు.. అటువంటి ఆ పిచ్చుకల కిచకిచలు వినిపించని పరిస్థితులు దాపురించాయి.. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరో నాలుగైదు సంవత్సరాల్లో ఒక్క పిచ్చుక కూడా కనిపించని పరిస్థితులు కనిపిస్తున్నాయి.. పాసర్ డొమెస్కిస్ అనే శాస్త్రీయ నామంతో పిలువబడే ఊరపిచ్చుక రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తూనే వాతావరణంలోనూ, ఆహారపు గొలుసులోనూ తమవంతు పాత్రను నిర్వహించేవి. గత 15సంవత్సరాల క్రితం వరకు పంట చేళ్లలోనూ, ఇండ్లలోనూ సందడి..సందడిగా కనిపించే ఊరపిచ్చుకలు పంట చేళ్ళకు హానికలిగించే క్రిమికీటకాదులను తినివేసి రైతులకు అధిక దిగుబడి రావడానికి తమవంతు పాత్రను నిర్వహించేవి.. రైతులకు మిత్రులుగా ఉండడంతో పాటు పిల్లలకు వినోదాన్ని కలిగించేవి. గద్దలు, పాములు వంటి వాటికి ఆహారమవుతూ ఆహారపు గొలుసులో తన వంతు పాత్రను నిర్వహించేవి.. అటువంటి పిచ్చుకలు తమ ఇళ్ళలో గూళ్లు పెట్టుకొని గుడ్లు పెట్టి పిల్లలను తయారు చేసుకునేలా అవకాశాలను రైతులు, పల్లె ప్రజలు కల్పించే వారు.. అప్పట్లో ఉండే పూరి గుడిసెలు, మిద్దెల్లో గూళ్లు అల్లుకొని గుడ్లు పెట్టి పిల్లల ను తయారు చేసుకునేవి.. బయటకు వెళ్లి ఆహారాన్ని తీసుకొచ్చి తమ పిల్లలకు ఆహారం పెట్టే దృశ్యాలు, మాతృత్వపు మమకారాలను చాటేవి.. ఆరుబయట ఆర బోసిన ధాన్యాలను తినేందుకు వచ్చినప్పు డు పిల్లలు చాటలను అడ్డపెట్టి తాడు సహాయంతో ఆ చాటను లాగి పిచ్చుకలు చాటకింద పడగానే ఉత్సాహంగా వాటిని పట్టుకొని పసుపు, కుంకాలను రాసి ఉత్సాహంగా వాటిని వదిలేసి కేరింతలు కొట్టడం.. తిరిగి మరుసటి రోజు కనిపంచగానే అదొరకమైన ఆనందానుభూతిని పొందేవారు.. ఇళ్ళల్లో ఉండే అద్దాలను చూసుకుంటూ ఆ పిచ్చకలు అక్కడ కనిపిస్తున్న దృశ్యం తనదేనని గుర్తించక అద్దాలను పొడిచే దృశ్యాలు ఆకట్టుకునేవి.. ఇటు వంటి దృశ్యాలు అటుంచి కనీసం పిచ్చుకలు కనిపించని పరిస్థితులు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి.

### రేడియేషన్, క్రిమి సంహారక మందులతో కనుమరుగు...

ఊరపిచ్చుకలతో పాటు అనేక పక్షిజాతులు అంతరించిపోవడానికి ఆధునిక కాలంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానమే ప్రధాన కారణమని పలువురు జంతుశాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. సెల్‌ఫోన్ టవర్లు, ఇతర రేడియేషన్ కలిగించే అంశాలు ఊరపిచ్చుకలు అంతరించిపోవడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.. ఈ రేడియేషన్ కారణంగా ప్రత్యుత్పత్తి సామర్థ్యాలను పిచ్చుకలు కోల్పోతున్నాయి.. వీటితో పాటు సహజసిద్ధమైన ఎరువులను రైతులు పొలాల్లో వాడకుండా రసాయన ఎరువులను, క్రిమి సంహారక మందులను వాడడం, చనిపోయిన క్రిమికీటకాలను తిని పిచ్చుకలు విషపూరితమై మరణిస్తున్నాయి.. వీటికి తోడు ఇళ్లల్లో అవి నివసించడానికి ఏర్పాట్లు లేకపోవడం, కనీస ధాన్యం, మంచినీరు కూడా లభించని పరిస్థితులు ఉండడంతో ఈ జాతి పక్షులు అంతరించిపోతున్నట్లు పరిశోధకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### ఇలా అభివృద్ధి పర్చవచ్చు....

పొలాల్లో వాడే రసాయన, క్రిమిసంహారక మందుల స్థానాల్లో జీవులకు హాని కలిగించని ప్రకృతి సిద్ధమైన మందులను, ఎరువులను వాడడంతో పాటు ఇళ్లల్లో ప్రత్యేక గూళ్ళను నిర్మించి ధాన్యం, మంచినీటిని ఏర్పాటు చేస్తే కొంతమేరకు ప్రయోజనం ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.. ప్రజలు ఒక పిచ్చుక విషయంలోనే కాకుండా మిగిలిన జీవరాశి మనుగడకు కూడా కృషి చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడుతున్నారు.

### 2011 నుంచి పిచ్చుకల దినోత్సవ వేడుకలు

భూగోళంలో అత్యంత వేగంగా అంతరించిపోతున్న పక్షిజాతుల్లో పిచ్చుకలు మొదటి స్థానంలో ఉన్నట్లు పరిశోధనల ద్వారా పలువురు గుర్తించారు. నేచర్ ఫరెవర్ సొసైటీ వారు ఈ ప్రమాదాన్ని గుర్తించి పిచ్చుకలను రక్షించుకోవాల్సిన ఆవశ్యకత గురించి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మహ్మద్ దిలావర్ అనే పక్షి సంరక్షణ ఉద్యమకారుడు ఇందుకు తన వంతు పాత్రను నిర్వహించారు. ఈ కారణంగానే 2011 మార్చి 20నుంచి ప్రతి సంవత్సరం మార్చి 20న పిచ్చుకల దినోత్సవ వేడుకలను నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు ప్రతియేటా వేడుకలను నిర్వహిస్తున్నారు.





# తాగు నీటి ఎద్దడి నియంత్రణకు ముందస్తు ప్రణాళిక



■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ■ ప్రణాళికపై అధికారులతో సమీక్షా సమావేశం

**ఆదిలాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
తాగునీటి కార్యాచరణ ప్రణాళిక, భూగర్భ జలమట్టం మెరుగుదల చర్యల పై సంబంధిత జడ్పీ సీఈఓ, డీఆర్డీఓ, డీపీఓ, డీఎల్పీఓ, జేడీఏ, డీడీ, ఎంపిడిఓలు, ఎంపీవోలు, ఈసీ అధికారులతో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ రాజర్షి షా సమావేశం ఏర్పాటు చేసి క్రిటికల్ హ్యాబిటేషన్‌లపై సమావేశం నిర్వహించి మండలాల వారీగా ఉన్న తాగునీటి సమస్యలపై ఆరా తీశారు. తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను పటిష్టం చేయాలని, లీకేజీలను వెంటనే సరిచేయాలి, బోర్లు, పంపుల మరమ్మతులు చేయాలని, నీటి వనరులను గుర్తించాలని పలు సూచనలు సలహాలు చేశారు.అలాగే ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాను పటిష్టంగా చేయాలి, నీటి సరఫరాలో గల లోపాలను సరిచేయాలని సూచించారు. నీటి పైపుల లీకేజీలను వెంటనే సరిచేయాలని, బోర్లు, పంపుల మరమ్మతులు చేయాలన్నారు. స్థానికంగా ఉన్న నీటి వనరులు, బోరు బావులను గుర్తించాలన్నారు. ప్రజలకు నీటిని సంరక్షించే అవసరం గురించి అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. నీటి సరఫరాపై సంబంధిత అధికారులతో నిత్యం సమీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో నీటి సమస్యను గుర్తించి వెంటనే నివేదిక అందించాలన్నారు. ప్రతీ గ్రామం, ప్రతీ బస్తీ, మున్సిపల్ వార్డులో తాగునీటి సరఫరా ప్రణాళికలు రూపొందించాలన్నారు. నీటి లీకేజీలను ఎప్పటికప్పుడు నియంత్రించేల పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న తాగు నీటి పంపులు, బోరు బావుల మరమ్మతు పనులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అదిలాబాద్ రూరల్, ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి, గాదిగూడ, సిరికొండ, బజార్‌హత్నూరు లలోని క్రిటికల్ హాబిటేశన్‌లలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పంప్ హౌస్, బోర్ వెల్స్, బావులు, మిషన్ భగీరథ పైప్‌లైన్ లికేజీలను వెంటవెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన ఒక పథకం. నైపుణ్యం లేని పని చేయడానికి ముందుకు వచ్చే ప్రతి గ్రామీణ కుటుంబానికి, ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల పనిని హామీ ఇస్తుంది. ఈ సందర్భంగా వేసవిలో ఎండల తీవ్రత మరీ రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో ఉదయం 6.00 గంటల నుండి 11.00 గంటల వరకు పనులు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో రక్షణ కల్పించేందుకు ఉపాధి పథకంలో వాటర్ బెల్ విధానాన్ని అమలుచేయాలన్నారు. సరైన మందుల కిట్ అందుబాటులో ఉండాలని, వేసవి కాలం గడిచేంత వరకు నాలుగు నెలలు పని ప్రదేశంలో వసతులు కల్పించాలని, చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌కు స్కోచ్ పురస్కారం

**ఆదిలాబాద్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
కలెక్టర్ రాజర్షి షాకు స్కోచ్ అవార్డు లభించింది. ఈ మేరకు స్కోచ్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ దలాల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 29న ఢిల్లీలోని లోధి రోడ్‌లో గల ఇండియా హ్యాబిటేట్ సెంటర్‌లో కలెక్టర్ ఈ అవార్డును అందుకోనున్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కలెక్టర్ గతేడాది నవంబర్ 14న ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉదయం ప్రార్థన సమయంలో ఆరోగ్య సంరక్షణకు అనుసారించాల్సిన విధానాలపై ఉపాధ్యాయులు, వైద్యుల ద్వారా వారికి నిత్యం అవగాహన కల్పించారు. ప్రతీవారం మండలానికి రెండు పాఠశాలల చొప్పున గైడ్ టీచర్లు, స్టూడెంట్ లీడర్లతో కలెక్టరేట్‌లో సమీక్షించి వారంలో పాఠశాలలో జరిగిన మార్పులను తెలుసుకుని వారికి సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు మరింత పకడ్బందీగా అమలు చేసేలా దిశానిర్దేశం చేశారు. కార్యక్రమ నిర్వహణతో విద్యార్థుల్లో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతలో మార్పులు వచ్చాయి. కలెక్టర్‌కు ఈ అవార్డు రావడంపై పలువురు అధికారులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఐటీడీఏ పీవోకు స్కోచ్ అవార్డు

**ఉట్నూర్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా గిరిజనులకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా స్కోచ్ అవార్డుకు ఎంపికయ్యారు. విధుల్లో చేరినప్పటి నుంచి గిరిజనులకు చేరువ కావడంతో పాటు గిరిజన విద్యార్థుల్లో పౌష్టికాహార నివారణకు రాష్ట్రంలో మొదటిసారిగా గిరిజన పోషణ మిత్ర, స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు గిరిజన క్యాంటీన్ ను ఏర్పాటు చేయడంలో పీవో ముందు వరుసలో నిలిచారు. ఈ నెల 29న న్యూఢిల్లీలో ఇండియా హబిటాట్ సెంటర్లోని ఒకరంద హాల్లో ఐటీడీఏ పీవో అందుకోనున్నారు.




విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY


## సివిల్ జడ్జి కోర్టులో ఏజీపీగా నయిముల్లా ఖాన్



**నిర్మల్, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో స్థానిక న్యాయవాది నయిముల్లా ఖాన్ ఏజిపిగా నియమింపబడ్డారు. ఈ సందర్భంగా నయీముల్లా ఖాన్ నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావును మంగళవారం డిసిసి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హాది, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పోశెట్టి, న్యాయవాది రవికుమార్, మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అతీఖ్ అహ్మద్ పాల్గొన్నారు.

## 22న ట్రిపుల్ ఐటీలో ఎసీజీ సమ్మిట్

**బాసర, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
బాసర ఆర్జీయూకేటీలో ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 22న ఎస్ఓ సమ్మిట్ నిర్వహించనున్నట్లు ఇన్చార్జి వీసీ గోవర్ధన్ తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఆవిష్కరణలు, భాగస్వామ్యాలు, కార్యాచరణ పరి ష్కారాలను పెంపొందించడం లక్ష్యంగా ఈ సమ్మిట్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థి జావేద్ నేతృత్వంలోని టీమ్ ట్రాన్స్ఫార్మ్ ఈ సమ్మిట్ నిర్వహిస్తుందన్నారు. ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి సహకార చర్య, వినూత్న పరిష్కారాల ప్రాముఖ్యతను ప్రొఫెసర్ గోవర్ధన్ చెప్పారు. ఈ సమ్మిట్ థీమ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజల జీవితాల్లో అర్ధవంతమైన మార్పు తీసుకురావడానికి సంస్థ నిబద్ధతను ప్రతిబింభిస్తుందన్నారు. సమ్మిట్ లోగోను విడుదల చేశారు.

## పెద్దబుగ్గ అడవిలో కార్చిచ్చు

**బెల్లంపల్లి, మార్చి 18 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి అటవీ రేంజ్ పరిధిలోని పెద్దబుగ్గ అటవీ ప్రాంతంలో మంగళవారం రాత్రి కార్చిచ్చు రగిలింది. కన్నాల గ్రామం నుంచి బుగ్గ రాజరాజేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లే మార్గంలో గుట్టను ఆనుకుని మంటలు వ్యాపించాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అగ్నికీలలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి. విలువైన వృక్షాలు మంటల్లో మాడిపో యాయి. వేసవి తీవ్రత పెరగడంతో క్రమంగా ఆకులు రాలిపోయి మం టలు అంటుకుని కార్చిచ్చు వ్యాపించినట్లు తెలుస్తోంది. ఎగిసి పడుతున్న మంటలతో పెద్దబుగ్గ అటవీ ప్రాంతం కారుచీకట్లో ఎరుపెక్కింది. కాగా నెల రోజుల క్రితం ఈప్రాంతంలోనే పులి సంచరించిన విషయం తెలిసిందే. కార్చిచ్చుతో జంతువుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

